

బతికుండగానే మరణించినట్టు నమ్మించి..


రేషన్ కార్డు తొలగించారు
తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తాము బతికి ఉండగానే మరణించినట్టు అధికారులను నమ్మించి తమ రేషన్ కార్డును తొలగించారని బాధితులు శుక్రవారం నారాయణఖేడ్ తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ మన్యానాయక్ తండాకు చెందిన కర్ర లచ్చిబాయి, ధర్మానాయక్ దంపతులకు అంత్యోదయ కార్డు ఉన్నదనే నెపంతో.. తాము బతికున్న చనిపోయమని అధికారులను నమ్మించి గ్రామ రేషన్ డీలర్ కర్ర జీవన్ అకారణంగా తమ రేషన్ కార్డును తొలగించారన్నారు.

సదరు డీలర్‌పై చర్యలు తీసుకోవాలని బాధిత దంపతుల కుమారుడు మారుతి శుక్రవారం నాయబ్ తహసీల్దార్ అనుదీప్, ఆర్ఐ మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

బడుల్లోకి నిషేధాజ్ఞలు



'ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకులాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయునదేమనగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు విద్యార్థి సంఘాలు, మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులను ప్రభుత్వ పాఠశాలకు అనుమతించరాదు. అనుమతించిన వారు క్రమశిక్షణ చర్యలకు బాధ్యులవుతారు' ఇదీ..! జిల్లా విద్యా శాఖ అధికారి జారీ చేసిన సర్క్యులర్.

- విద్యార్థి సంఘాలు, మీడియా, ఎన్జీఓ, రాజకీయ ప్రతినిధులకు నో ఎంట్రీ
- ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీ
- స్కూళ్ల సమస్యలు కప్పిపుచ్చేందుకే మన ఊరు-మన బడి పనుల్లో డొల్ల
- వర్షాలతో స్కూళ్లకు చేరిన వరదనీరు
- ఇతర మౌలిక సదుపాయాల్లేక విద్యార్థుల తిప్పలు
- సర్క్యులర్ రద్దు చేయాలంటున్న ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్, గురుకుల పాఠశాలల్లోకి వెళ్లేందుకు విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, మీడియా, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులను అనుమతి ఇవ్వకూడదంటూ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సర్క్యులర్ జారీ చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలను కిందిస్థాయిలో అమలు చేసేందుకు జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు పంపారు. ఎవరైనా ఆదేశాలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా విద్యా శాఖ అధికారులు ముగ్గురు కూడా హెచ్ఎంలకు సర్క్యులర్స్‌ను పంపారు. సంగారెడ్డి జిల్లాలో 1230 ప్రభుత్వ పాఠశాలలు, 25 వరకు గురుకులాలు, మోడల్, కేజీబీవీలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 1260 ప్రభుత్వ స్కూల్స్, కేజీబీవీలు 22, మోడల్ స్కూల్స్ 14, గురుకులాలు 22 వరకు ఉన్నాయి. మెదక్ జిల్లాలో 1030 ప్రభుత్వ స్కూల్స్, గురుకులాలు, మోడల్ స్కూల్స్ 20 వరకు ఉన్నాయి. వీటిల్లోకి ఎవర్నీ అనుమతించకూడదంటూ ప్రధానోపాధ్యాయులందరికీ డీఈఓ ద్వారా సర్క్యులర్స్ అందాయి.

సమస్యల్ని కప్పిపుచ్చుందుకే

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లో అనేక సమస్యలున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక స్కూల్స్‌లోకి వరదనీరు వచ్చి చేరింది. చాలా చోట్ల పాత భవనాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని స్కూల్స్‌లోకి నీరు చేరడం, బురదమయంగా మారాయి. సంగారెడ్డిలోని మైనార్టీ స్కూల్స్‌లోకి నీళ్ల చేరాయి. చింతలపల్లి, గంజిగూడెం స్కూల్స్ చుట్టూ వరద నీరు చేసి జలదిగ్బంగా మారింది. మన ఊరు-మన బడి కింద సంగారెడ్డి 441, మెదక్‌లో 335, సిద్దిపేటలో 350 స్కూల్స్‌ను ఎంపిక చేసి 12 రకాల పనుల్ని చేపట్టారు. ఏడాది గడిచినా జిల్లాకో వంద స్కూల్స్‌ల్లో కూడా పనులు పూర్తవ్వలేదు. రెండో దశ పనుల్ని జూన్‌లోనే ప్రారంభించాల్సి ఉన్నా ఇప్పటికీ వాటి గురించి పట్టింపులేదు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు, వంట గదుల్లేక విద్యార్థులు నానా తిప్పలు పడుతున్నారు. గురుకుల, ఆశ్రమ, కస్తుర్బా స్కూల్స్‌ల్లో వందలాది మంది విద్యార్థులుండగా ఐదారు మరుగుదొడ్లే ఉన్నాయి. బారులు తీరి విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు.



మధ్యాహ్న భోజనంలో నాణ్యత, హాస్టల్స్‌లో మెను పాటించడంలేదు. తరగతి గదుల్లేక చెట్ల కింద చదువులు చెబుతున్నారు. కొల్చారం గురుకులంలో పురుగల అన్నం పెడుతున్నారని అడిగినందుకు విద్యార్థుల్ని దండిస్తున్నారు. అద్దె భవనాల్లో సదుపాయల్లేవు. వర్షాలకు కురుస్తున్నాయి. వీటిని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ లాంటి విద్యార్థి సంఘాలు పోరాడుతున్నాయి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో సమస్యల్ని ఎత్తిచూపుతూ వార్తలు రాస్తారు. ఎన్జీవోలు సేవా కార్యక్రమాలు చేస్తాయి. విపక్ష పార్టీల నాయకులు స్కూల్స్‌లోని సమస్యల్ని అడిగి తెలుసుకుంటాయి. వాటిని పరిష్కరించాలని ప్రభుత్వంపై వత్తిడి చేస్తాయి. వీటిని అడ్డుకోవడం కోసమే విద్యా శాఖ నిషేధాజ్ఞలు జారీ చేసిందనే అభిప్రాయాన్ని ఆయా ఉపాధ్యాయ సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి.

సర్క్యులర్స్‌ను విరమించుకోవాలి

విద్యా శాఖ జారీ చేసిన సర్క్యులర్స్‌ను వెంటనే విరమించుకోవాలి. విద్యార్థుల సమస్యల్ని వెలికితీసి వాటి పరిష్కారం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘాలను అనుమతించకపోవడం అప్రజాస్వామికం. విద్యార్థి సంఘాలు పోరాడిన ఫలితంగానే మెస్‌ఛార్జీలు పెరిగాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సుదీర్ఘకాలంగా ఉద్యమాలు జరినందున్నే ప్రభుత్వం మన ఊరు-మన బడి చేపట్టింది. ఇప్పటికీ వేలాది స్కూల్స్‌ల్లో మంచినీరు, మరుగుదొడ్లు, తరగతిగదుల్లేవు. పాఠపుస్తకాలు, దుస్తులు సకాలంలో అందలేదు. వీటిపై విద్యార్థి సంఘాలు స్పందిస్తున్నందునే కొన్నైనా పరిష్కారం అవుతున్నాయి. సమస్యలు బయటికి రాకూడదనే దురుద్దేశంతోనే అధికారులు సర్క్యులర్ జారీ చేశారు. వెంటనే రద్దు చేయాలి.



– రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

రద్దు చేసే వరకు పోరాడుతాం



విద్యా శాఖ జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలి. లేదంటే పెద్ద ఎత్తున పోరాడుతాం. ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్‌లో అనేక సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. వాటిని కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అదేశాలు జారీ చేయించింది. ఎవరూ స్కూల్స్‌లోకి రాకూడదని చెప్పడం కాకుండా సమస్యలంటూ లేకుండా చేస్తామని ప్రభుత్వం ప్రకటించాలి. చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించాలి. కేజీ టు పీజీ ఉచిత విద్య నినాదం వట్టి డొల్లగా మారింది. గురుకులాలు, హాస్టల్స్‌లో పిల్లలు వర్షాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోగాల పాలైనా మందుల్లేవు. నాణ్యమైన ఆహారం పెట్టడంలేదు. విద్యాశాఖ మంత్రి స్పందించి సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలి.

– సురేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు



నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

- కార్మిక హక్కులు, సౌకర్యాల సాధన కోసం సంఘటిత పోరాటాలే శరణ్యం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., కార్మికుల హక్కుల పరిరక్షణ, సౌకర్యాల సాధన కోసం సంఘటిత పోరాటాలే శరణ్యమని పిలుపునిచ్చారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ నాయకత్వ జిల్లా స్థాయి క్లాసులు మూడ్రోజుల పాటునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సరళీకరణ విధానాల అమల్లో భాగంగా.. కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ప్రయోజనకరంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం ఏక పక్షంగా ఆమోదించిం దన్నారు. పార్లమెంట్‌లో కనీసమైన చర్చ కూడా జరపలేదన్నారు. ప్రతిపక్షాలు తీవ్రమైన నిరసన ప్రకటించినప్పటికీ.. బలవంతంగా అమలు చేయాలని చూస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పటికే కేంద్ర కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు



చేస్తున్నాయన్నారు. రాజ్యాంగం అనుమతించిన సంఘ స్వేచ్ఛ , సమిష్టి బేరసారల హక్కు, సమ్మె హక్కులను దేశంలోని కార్మికవర్గం కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కార్మిక హక్కులు, సౌకర్యాల సాధన కోసం కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు నాయకులు కే. రాజయ్య, ఎం. యాదగిరి పాండు రంగారెడ్డి, బాగారెడ్డి, ప్రవీణ్, నరసింహారెడ్డి, విద్యాసాగర్, నాగేశ్వరరావు, మైపాల్, రాజిరెడ్డి, బాబురావు, నర్సింలు, ప్రసన్న రావు, కొండల్ రెడ్డి, రాందాస్, బాలరాజ్, తిరుపతి, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- కొండాపూర్

పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 11వ పీఆర్సీ ప్రకారం పంచాయతీ కార్మికులకు రూ.19,500 వేతనం ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ పని విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రమాదంలో మరణించిన పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు.

కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా పదోన్నతి ఇవ్వాలన్నారు. 8 గంటల పని దినాన్ని అమలు చేసి, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ అర్జిత సెలవులు దినాలను అమలు చేయాలన్నారు. వయసు మీరిందనే సాకుతో కార్మికులను తొలగిస్తే ఆ కుటుంబం లోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్, సరిపడ్డ చెప్పులు సభ్యులు,నూనెలు ఇవ్వాలని వాటిని నగదు రూపంలో అలవెన్సుగా చెల్లించాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి గత కొన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా. ప్రభుత్వం పట్టించుకోకుండా



మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే జేఏసీ రాష్ట్ర నాయకులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా తమ సంఘాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదవ రెడ్డి, మండల కార్యదర్శి కె.రాజయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు, వెంకయ్య, ఉపాధ్యక్షులు, సంజీవులు,శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అనంతయ్య, నాగరాజ్,సుశీల, బిక్షపతి పాల్గొన్నారు.

సీఎం గడ్డమీద గర్జించిన ఉపాధ్యాయ సంఘాలు



గజ్వేల్ సభకు వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు



నవ తెలంగాణ -గజ్వేల్

'సీపీయస్ రద్దు చేయాలి. పాత పెన్షన్ పునరుద్ధరించాలి' అనే డిమాండ్తో సిపిఎస్ యూనియన్ చేపట్టిన రథయాత్ర శుక్రవారం గజ్వేల్‌కు చేరుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ గడ్డమీద ఉపాధ్యాయ సంఘాలు గర్జించాయి. వేలాదిమందిగా ఉపాధ్యాయ సంఘాలు వారి కుటుంబ సభ్యులు కదిలి వచ్చి సభను విజయవంతం చేశారు. భారీ వర్షంలో సైతం పిల్లాపాపలతో కదిలి వచ్చారు. ఈ సందర్భంగా సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఆగస్టు 12న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధన కోసం సిపిఎస్ రద్దు పాత పెన్షన్ సాధన కోసం జూలై 16న గద్వాల జిల్లా జోగులాంబ అలంపూర్‌లో మొదలైన పాత పెన్షన్ సాధన సంకల్ప రథం గజ్వేల్ పట్టణ కేంద్రానికి చేరుకున్నదన్నారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథం కు ఆహ్వానం పలుకుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ ,మహిళ ఉద్యోగ,ఉపాధ్యాయులు కవిత, సంగీత సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ ని పూలమాల, శాలువాతో స్వాగతించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా పార్క్ చౌరస్తా వరకు పాద యాత్రగా, వి వాంట్ ఒపీఎస్, సిపిఎస్‌లో రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే నినాదాలతో చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు దేవ రాజ్, జిల్లా కోశాధికారి రఘు వరాన్,జిల్లా నాయకులు కరుణ శ్రీ, ఏల్మ రాజు,షేక్ బిలాల్ అధ్యక్షులు లింగం, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, వేమారెడ్డి, జిల్లా అధ్యక్షులు వలీ అహ్మద్,రవీందర్, మండల అధ్యక్షులు పాపి రెడ్డి, నేతి శంకర్, రాష్ట్ర జిల్లా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆదర్శానికి మారుపేరు ఏసిరెడ్డి నర్సింహారెడ్డి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

ఆదర్శానికి మారుపేరు ఏసిరెడ్డి నర్సింహారెడ్డి అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, అమరవీరుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఏసిరెడ్డి నర్సింహారెడ్డి 32 వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మల్లారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ జనగామ, చేర్యాల ప్రాంతాలలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలో పేతం చేసి పేదలకు, కష్టజీవులకు అండగా నిలిచిన కమ్యూనిస్టు ఆదర్శమూర్తి ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని, ఆయన ఆశయ సాధన కోసం నేటితరం కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. నరసింహారెడ్డి బ్రహ్మచారిగా నిస్వార్థంతో పేదల అభ్యున్నతి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి మన ప్రాంతంలో వేలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు దక్కే విధంగా పోరాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికై మన



ప్రాంత ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తూ పేదలను, కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను ఏకం చేసిన నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్, ప్రైవేటీకరణ విధానాలపై, మతోన్మాదంపై అలుపెరుగని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, బండ కింది అరుణ్ కుమార్, గొర్రె శ్రీనివాస్, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ఇబ్రహీం, అజ్జర్, బోయిని మల్లేశం, ఐలేని గోపాల్ రెడ్డి, దర్శనం రమేష్, రంజిత్ రెడ్డి, గుండ్ర రవీందర్, రామచంద్రం, రమ, లావణ్య, ఇప్పకాయ ల రాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస పెట్రోల్ బంక్‌లో కల్తీ డీజిల్


నిలదీసిన వాహనదారులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణంలోని శ్రీ శ్రీనివాస పెట్రోల్ బంక్‌లో శుక్రవారం ఉదయం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు దండ బోయిన బాబురావు, ఎల్లసాని నరహరి, పోకల పరశురాములు, గౌండ్ల వెంకటేష్, పోన్నబోయిన నరేష్ వరి నాట్లు వేసేందుకు పొలం దున్నడానికి ట్రాక్టర్‌లలో డీజిల్ పోయించుకున్నారు. పొలాల్లోకి వెళ్లి పనులు చేస్తుండగా ట్రాక్టర్లు మధ్యలోనే మొరాయిస్తుండడంతో ట్రాక్టర్ యజమానులు కల్తీ డీజిల్ పోశారని గుర్తించి బంక్ యజమాని వద్దకు వచ్చి నిలదీశారు. మొదట విషయం ఎవరికీ చెప్పకని, రూ.3 వేలు ఇస్తానని అనడంతో మరో ట్రాక్టర్ యజమాని నా ట్రాక్టర్ రిపేరు చేయడానికి రూ.70 వేలు ఖర్చు అవుతుందని చెప్పడంతో పెట్రోల్ బంక్‌కు తాళం వేసుకొని యజమాని వెళ్లిపోయారు. దాదాపు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు, ఆటోలలో నిత్యం ఇక్కడే పెట్రోల్ పోయించుకుంటున్నామని యజమానులు తెలిపారు. మా వాహనాలు మార్గ మధ్యలోనే ఆగిపోయాయని, బంక్ వద్దకు ఒకరోకరుగా దాదాపు 30 వరకు ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు చేరుకున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని వాహనాల యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం





నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మొహరం సందర్భంగా సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో శుక్రవారం పట్నం రవితేజ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పట్నం రవితేజను వెల్టూర్ గ్రామ మైనార్టీలు శాలువాతో సత్కరించారు. కంది మండలం కలివేముల గ్రామంలో బంటు శ్రీనివాస్ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని పట్నం రవి తేజ పరామర్శించారు. మృతుడి బంటు కృష్ణవేణి, పిల్లల ఖర్చులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామంలో పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రూ.20 వేల విరాళం అందజేశారు.

జలదిగ్బంధంలో గజ్వేల్ విద్యుత్ ఉపకేంద్రం







కట్టు కాలువలు కబ్జా

నవ తెలంగాణ-గజ్వేల్

గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గజ్వేల్ పట్టణంలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పూర్తిగా జలమయం కావడంతో విద్యుత్ సిబ్బంది అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సరైన కాలువలు లేకపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు సబ్‌స్టేషన్‌లోకి నీరు వస్తోంది. గతంలో జరిగిన పొరపాట్ల మూలంగా ట్రాన్స్కో అధికారులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. రాజకీయ నాయకులు భూములు కబ్జా చేయడంతో పరిస్థితి దుర్భరంగా మారింది. నేరుగా పాండవులు చెరుకు వెళ్లే కాల్వ మూసి భవనాలు నిర్మించారు. భారీవర్షానికి పెద్ద ఎత్తున వరద నీరు రావడంతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నీట మునిగిపోయింది. ఉపకేంద్రంలోని ఆవరణ అంతా నీటితో నిండిపోవ టంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం విధుల నిర్వహణకు వచ్చిన సిబ్బంది జలదిగ్బంధంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ను చూసి లోపలికి వెళ్లటానికి సాహసం చేయలేక పోయారు. లోపల బ్యాటరీ బ్యాకప్ కి వరద నీరు చేరి ఉంటే ప్రమాదం, ఆస్తి నష్టం. వాటిల్లేది కానీ అదృష్ట వశాత్తు ఆ స్థాయిలో నీరు చేరలేదు. ఉదయం సిబ్బంది అధికారుల సూచనతో ట్రాక్టర్లు జనరేటర్లు తెప్పించి లాన్లో ఉన్న నీటిని పైపుల ద్వారా బయటకు తరలించారు. పూర్తిగా నీటిని బయటకు పంపిన తర్వాత విద్యుత్ సిబ్బంది ఉపకేంద్రంలో విధులకు హాజరయ్యారు. ఇదిలా ఉండగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పలు లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి. ముఖ్యంగా పలు కాలనీలలోకి వర్షపు నీరు వరద చేర టంతో కాలనీల వాసులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం ఉదయం జనరేటర్ సాయంతో పైపులు ద్వారా నీటిని బయట పంపారు. ట్రాన్స్కో సిబ్బంది అప్రమత్తం వల్ల ఎలాంటి విద్యుత్ అంతరాయాలు కలగలేకపోయాయి. గజ్వేల్ డివిజన్ ట్రాన్స్కో ఉన్నంత అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు రంగంలో దిగి పూర్తిగా నీటిని బయటకు పంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా ట్రాన్స్కో సిబ్బందిని ఈ విషయంలో అభినందించవలసిన అవసరం ఉంది.

మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు

నవ తెలంగాణ నర్సాపూర్

మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకుకొచ్చిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు కాంట్రాక్టర్లు చాలీచాలని జీతాలు ఇస్తూ మోసం చేయడం సరైందికాదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులందరికి కనిస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నర్సాపూర్ ప్రాంతంగా 9 మండలో 500కు పైగా గ్రామాలలో బురత్నం కాంట్రాక్టులో, రాఘవ కాంట్రాక్టులో సుమారు 130 మంది కార్మికులు పని



చేస్తున్నారని, వారికి కేవలం నెలకు రూ.8360 ఇస్తూ అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కార్మికులకు ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు. బాబు, స్వామి, లక్ష్మణ్, శ్రీకాంత్, గోపాల్, దాసు తదితరులు పాల్గొన్నారు.

కొద్దీ రోజుల వరకు మిషన్ భగీరథ నీరు తాగొద్దు

వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కొద్ది రోజుల వరకు మిషన్ భగీరథ నీరు ప్రజలు తాగకూడదని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల మిషన్ భగీరథ నీరు నదులలో కలుషితమైందన్నారు. ఆ నీరు ప్రతి ఇంటికి నల్లాల ద్వారా వస్తున్నందున కొద్దిరోజుల వరకు ప్రజలు తాగకూడదన్నారు. బోరుబావి, ఫిల్టర్ నీరు కాచి చల్లార్చుకొని తాగాలని సూచించారు. వర్షాలకు తాగునీరు కలుషితమవుతోందన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నియోజకవర్గంలోని యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరో 100 మంది యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాహనలు నడిపే ప్రతీ ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నట్టు చెప్పారు. ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోజువారీగా కొంతమందికి డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన ఎల్ఎల్ఆర్ ధ్రువపత్రాలు అందిస్తున్నామన్నారు. రానివారు అధైర్య పడొద్దని.. త్వరలో ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. నియోజకవర్గంలో 18 ఏండ్లు నిండిన ప్రతీ యువకుడు లైసెన్సులు పొందాలన్నదే తమ లక్ష్యమన్నారు.

'నారింజ' నీటిని ఈదులపల్లి చెరువుకు మళ్లించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



నియోజకవర్గంలోని నారింజ ప్రాజెక్ట్ నీటిని ఈదులపల్లి చెరువుకు మలిపేందుకు చర్యలు చేపట్టాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. నారింజ డ్యామ్‌ను ఎమ్మెల్యే శుక్రవారం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీటి నిలువల గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులుగా కురుస్తున వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దిన్, సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి, మెటల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజు, పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు ఈరన్న పటేల్ శ్రీకాంత్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

విదేశీ పర్యటన ముగించుకొని ఇటీవలే వచ్చిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని పలువురు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గాండ్ల ఉమాకాంత్, బీఆర్ఎస్ యూత్ లీడర్ కర్ణం కృష్ణ, గ్రామాధ్యక్షులు ఎం.చంద్రకాంత్ తెరాస నాయకులు శ్రీను పటేల్, అమృత్ తదితరులు పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని మాసన్‌పల్లి గ్రామానికి చెందిన పి.బాలమణి భర్త అడివయ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశం, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకే మద్దతంటూ తాండావాసుల ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నారాయణఖేడ్

తమ తాండాను అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డినే అని.. ఎల్లవేళలా వారి మద్దతు ఆయనకే ఉంటుందని మండలంలోని అల్లపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల మల్నేగడి తాండా వాసులు ప్రతిజ్ఞ చేశారు. తమ తాండాకు బీటీరోడ్డు నిర్మాణం కోసం రూ.2.9 కోట్లను ఎమ్మెల్యే చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ టెండర్‌లో ఉన్నదని త్వరలోనే నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. నిరంతరం తమ అభివృద్ధిని కాంక్షిస్తున్న ఎమ్మెల్యే వెంటే తాము ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి, రవీందర్ నాయక్, సర్పంచ్ ఏక్నాథ్‌రావు తదితరులు నాయకులు ఉన్నారు.

'దళితబంధు'లో దళారులను ఆశ్రయించొద్దు

నవతెలంగాణ-జోగిపేట



దళితబంధు పథకం రెండో విడత లబ్దిదారుల ఎంపికలో దళారులను ఆశ్రయించొద్దని.. ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని రాష్ట్ర జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దళితబంధు పథంకంలో దళారుల ప్రమేయం ఉన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్హులైన నిరుపేద దళితులను మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు స్పష్టంచేశారు. స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. యూనిట్ల పర్యవేక్షణకు అధికారులతో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు పొందిన ఏజెన్సీల వద్దనే యూనిట్లు తీసుకోవాలని స్పష్టంచేశారు. గ్రూప్‌గా ఏర్పడి స్థిరమైన ఆదాయం వచ్చే వాటిని ప్రోత్సహించాలన్నారు. సీఎం కేసీఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి, జీవన ఉపాధి కోసం దళిత బంధు పథకాన్ని లక్ష్యంతో ప్రవేశపెట్టారని, దానిని నిర్వీర్యం చేయొద్దని సూచించారు. దళితబంధు అర్హులైన వారికి దక్కాలన్నదే సీఎం కేసీఆర్ అభిమతమన్నారు. అర్హులైన వారిని మాత్రమే గుర్తించి పథకానికి వన్నె తేవాలని అధికారులకు సూచించారు.



సాదాసీదాగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పురపాలక సంఘం చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్‌లో 72 ఎజెండాలు పొందుపరిచారు. జనరల్ ఫండ్‌తో పాటు సీఎం కేసీఆర్ ఇటీవలే సదాశివపేట మున్సిపాల్టీకి రూ.20కోట్లు కేటాయించారని.. ఆ మొత్తాన్ని 26 వార్డుల్లో ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పిల్లోడు జయమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

ఒకరి మృతి.. ఐదుగురికి స్వల్ప గాయాలు



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని క్రిష్టాపూర్ కమాన్ వద్ద ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొట్టుకోవడంతో ఒకరు (ఆటో డ్రైవర్) అక్కడికక్కడే మృతి చెందగా.. ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి.



ఎస్సై(2) క్రిష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... ముజీబ్(30) అనే ఆటో డ్రైవర్ జహీరాబాద్ నుంచి రాయికోడ్‌కు ప్రయాణీకులను తీసుకొని వెళ్ళుతుండగా.. అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముజీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదు మంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు చెప్పారు. బైక్ డ్రైవర్ అక్కడ నుంచి పరారైనట్టు సమాచారం. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం





నవతెలంగాణ-రాయికోడ్

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం లాంటిదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రాయికోడ్ మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన మోల్ల కదిర్‌కు రూ.4,40,000 సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న నిరుపేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందించి ఆదుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, పార్టీ గ్రామ అధ్యక్షులు గాలి బ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

మాటూరు గ్రామానికి చెందిన మంగళ అశోక్, బ్యాగరి దత్తు, బ్యాటరీ వీరేశం, బేకరీ పీరయ్య, కేశవ్ కుమార్, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, పార్టీ గ్రామాధ్యక్షులు గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎకరానికి రూ.50 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్



నవతెలంగాణ-సంగారెడ్డి

అధిక వర్షాలతో పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. ఎకరానికి రూ.50 వేల చొప్పున పంట నష్ట పరిహారాన్ని అందజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి మండల పరిధిలో గల కలబ్‌గూర్ గ్రామంలో వందల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదన్నారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులను పంటల పరిశీలనకు పంపించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. నోరు తెరిస్తే ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్నదని.. వర్షాల వలన పంటలు నష్టపోతే రైతులకు ఎందుకు నష్టపరిహారం ఇవ్వట్లేదని ప్రశ్నించారు. గ్రామంలో కౌలు రైతులు అనేకమంది ఉన్నారని, కౌలుతో కలిపి పంట పెట్టుబడికి ఎకరానికి రూ.40,000 చొప్పున ఖర్చవుతుందన్నారు. ఈ వర్షాలతో చేలల్లో నీళ్లు నిలిచి మొత్తం పత్తి మొక్కలు మునిగి పోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి యంత్రాంగాన్ని పరిశీలనకు పంపించి ప్రతీ రైతును ఆదుకోవాలన్నారు. లేనియెడల రైతాంగాన్ని కూడగట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నీరుడి సత్యానందం, నీరుడి శివయ్య, శ్రీనివాస్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల వ్యర్థాలను రాయిని చెరువులోకి వదలొద్దు

- జిన్నారం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడలో విస్తృత పర్యటన



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు ఉప సర్పంచ్ సంజీవ, జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో బొంతపల్లి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమలల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పై భాగంలో ఉన్న పరిశ్రమలు కింది భాగంలోని 700 ఎకరాల ఆయకట్టు కలిగిన రాయిని చెరువులోకి వ్యర్థాలను వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ పర్యటన చేపట్టారు. గ్రాన్యూవెల్స్ ఇండియా లిమిటెడ్, న్యూలాండ్ లాబరేటరీస్, హెట్రో డ్రగ్స్ యూనిట్ 4, వీర్కో లేబరేటరీస్ ,మెట్రో కెమ్ పరిశ్రమలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని పరిశ్రమల తీరు కాలుష్య వ్యర్థ జలాల విడుదల్లో దారుణంగా ఉందన్నారు. తద్వారా 700 ఎకరాల ఆయకట్టు కలిగిన రాయిని చెరువు కాలుష్యపు కాటుకు గురవుతే జిన్నారం గ్రామస్తుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఇప్పటికే లో సుమారు 1200 కుటుంబాలు దాదాపుగా 5000 జనాభా వివిధ రకాల పరిశ్రమల విషాయాలు వాయు కాలుష్యం మూలంగా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో కెమ్ పరిశ్రమ నుంచి భారీ ఎత్తున బఫర్ జోన్‌లో అక్రమంగా భవనాలు నిర్మించినా పట్టించుకోని అధికారులే కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా స్పందించి మెట్రో కెమ్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాలుష్య వ్యర్థ జలాలు గుట్టు చప్పుడు కాకుండా వర్షం మాటున వదిలే వ్యవహారానికి ముకుతాడు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఉపసర్పంచ్ నీలం సంజీవ, మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల లింగం, గ్రామపంచాయతీ కోఆప్షన్ మెంబర్ గోపగౌని శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొంతపల్లి బ్రహ్మేంద్ర గౌడ్, మంద రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని.. అలాగే మణిపూర్ ముఖ్యమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సదాశివపేటప్రధాన రహదారిపై మణిపూర్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. గత మూడు నెలల నుంచి మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా.. కేంద్ర మోడీ, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కుకి తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి.. సామూహిక లైంగిక దాడికి పాల్పడి, హత్య చేయడం పట్ల సభ్య సమాజం తలదించుకోవాలన్నారు. మూడు నెలలుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ప్రధాని మోడీ విదేశీ యాత్రలకు ప్రాధాన్యం ఇస్తున్నారే తప్పా, గట్టి చర్యలు చేపట్టడం లేదన్నారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే ఈలాంటి ఆగడలే ఉంటాయన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు పూర్తి బాధ్యత కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలేదే అన్నారు. కాగా వెంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని, శాంతి నెలకొలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి మహేష్, రైతుసంఘం మండల కార్యదర్శి భూషణం, నాయకులు ఆనంద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల మధ్య చిచ్చుపెట్టాలనుకుంటే.. ఖబడ్దార్



నవతెలంగాణ-నారాయణఖేడ్

గిరిజనుల మధ్య చిచ్చుపెట్టేలా ఎంపీ సోయం బాబురావు చేసిన వ్యాఖ్యలను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ తీవ్రంగా ఖండించారు. 'ఖబడ్దార్ సోయం బాబురావు' అంటూ మండిపడ్డారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సోయం బాబురావు దిష్టిబొమ్మతో శవయాత్రను నిర్వహించి.. దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ రాథోడ్ మాట్లాడుతూ.. మణిపూర్ లాగా తెలంగాణలోనూ అల్లర్లు సృష్టించేలా ఎంపీ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. రాజ్యాంగ బద్ధంగా గుర్తించబడిన లంబాడాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా.. లంబాడాలను దొంగలుగా చిత్రీకరిస్తూ ఎన్నికల్లో గెలవడానికి సోయం బాబురావు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. లంబాడా హక్కుల కోసం పనిచేసే గిరిజన సంఘాలు అన్ని కలిసి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిమన్నారు. వెంటనే ఆయన్ను బీజేపీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రామోజీ, సురేష్, లైవ్ ఐక్య వేదిక అధ్యక్షులు మోహన్ లాల్, అభి పవర్, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని టేకూర్, రేజింతల్, మామిడ్గి, న్యాల్‌కల్, చినిగేపల్లి ఆయా గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగను నిర్వహిస్తున్నారు. శుక్రవారం మసీద్‌లో ప్రజలు, భక్తులు, నైవేద్యాలు సమర్పించారు. కాగా పండుగ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు హద్నూర్ ఎస్సై రామానాయుడు తెలిపారు.శాంతిభద్రతలకు మండల ప్రజలు సహకరించాలన్నారు.

సరస్వతి చెంతకు 'లక్ష్మి'

నవతెలంగాణ-సదాశివపేట



సంగారెడ్డిలోని రాజంపేట ఇందిరా కాలనీకి చెందిన గంగారం, దుర్గమ్మ దంపతుల కూతరు లక్ష్మి ఐదో తరగతి వరకు ఇందిరా కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నది. అయితే కరోనా సమయంలో తండ్రి అనారోగ్యానికి గురికాగా.. తల్లి పలు ఇండ్లల్లో పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. ఈ క్రమంలో ఐదో తరగతి పూర్తైన లక్ష్మికి పై చదువులు ఎక్కడ చదవాలో తెలియక చదువు మానేసింది. దీంతో ఆమె తల్లి తనతోపాటు లక్ష్మిని కూడా ఇళ్లలోని పనులకు తీసుకెళ్లేది. అయితే పుల్కల్ మండలంలోని ఈసోజిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఇంట్లో కూడా పనులు చేసేందుకు మాట్లాడుకుని.. లక్ష్మిని తనతో పాటు తీసుకెళ్లింది. ఈ క్రమంలో లక్ష్మి గురించి తెల్సుకున్న టీచర్ అరుణ.. ఎలాగైన ఆ చిన్నారికి చదువను అందజేయాలనుకున్నది. వెంటనే ఎంఈఓ అంజయ్యకు సమాచారం ఇచ్చింది. దీంతో ఆయన లక్ష్మి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని శుక్రవారం సదాశివపేట పట్టణం లోని కస్తూర్బా బాలిక పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించారు. అంతేకాకుండా వసతి, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు అందించారు. 'ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం' అని ఆడపిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగించుకొని బాలికలను ఉన్నత స్థాయికి ఎదగనివ్వాలన్నారు. కస్తూర్బా బాలిక ప్రత్యేక అధికారి లలిత, కంప్యూటర్ ఆపరేటర్ నందకుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానంతో మానవత్వం చాటుకున్న మఠం భిక్షపతి



నవతెలంగాణ-సంగారెడ్డి

అనారోగ్యంతో బాధపడుతూ సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళకు శుక్రవారం అత్యవసరంగా 'బి' పాజిటివ్ రక్త అవసరమైంది. ఈ విషయం తెలియగానే రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి స్వామి వెంటనే రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. అందోల్ మండలం బ్రాహ్మన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా అనారోగ్యంతో బాధపడుతూ సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్నది. అయితే ఆమెకు అత్యసరంగా 'బి' పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యుడు విద్యాసాగర్ సామాజిక కార్యాకర్త వేణు గోపాల్‌ను సంప్రదించాడు. వేణు గోపాల్ వెంటనే బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణకి చెప్పగా.. ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దాన్ని చూసిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ మఠం బిక్షపతి స్వామి వెంటనే స్పందించి.. 'నేను రక్త దానం చేస్తాను' అని సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి వచ్చి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మఠం బిక్షపతిని సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ అభినందించి ప్రశంసా పత్రం అందజేసారు. బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మఠం బిక్షపతిని సన్మానించారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. రక్తదానం చేస్తే ఎక్కడ బలహీన పడుతామో అని చాలామంది అనుకుంటారని.. అది సరికాదన్నారు. ఆరోగ్యంగా ఉన్నా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. అనంతరం మఠం బిక్షపతి స్వామి మాట్లాడుతూ.. తాను ఇప్పటికి చాలా సార్లు రక్త దానం చేశానన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు మూడు నెలలకొకసారి రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విద్యా సాగర్ మఠం బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీలేఖ, దివ్య జ్యోతి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజు, సంగమేష్, జీవన్ పూల, విజయ్, సామాజిక కార్యకర్త లడ్డు చిరంజీవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై వివక్ష తగదు

- కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-సదాశివపేట



రాష్ట్రంలోని 12,769 గ్రామాల్లో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయతీ సిబ్బంది గత 23 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకుండా వివక్ష పాటించడం తగదని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ.అనిల్, రైతుసంఘం మండల కార్యదర్శి టి.భూషణం రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సదాశివపేటలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా శుక్రవారం వారి సమ్మె కేంద్రం వద్ద కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండా, వాన, చలిలో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్ష పాటించడం శోచనీయమన్నారు. నూటికి 80శాతం మంది దళితులే గ్రామ పంచాయతీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్మికులు కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. మోడీ స్వచ్ఛ భారత్, కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేశారన్నారు. అలాంటి వారికి కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేశారని.. ఇప్పటికీ 9 ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.19వేల వేతనం ఇవ్వాలని.. అలాంటిది కేవలం రూ.8500 ఇస్తున్నారన్నారు. కార్మికులపై ఒత్తిడిని పెంచే మల్టిపర్పస్ విధానాన్ని తొలగించాలన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే కనీస ఎక్స్‌గ్రేషియో ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. కార్మికుల జేఏసీ ని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షులు మహేష్, పంచాయతీ కార్మికుల యూనియన్ మండలాధ్యక్ష కార్యదర్శులు శేఖర్, బుచ్చయ్య, నాయకులు రామచందర్, రాములు, రవి, ఆనంద్, అనిల్, సంజీవులు, గోపాల్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పదకొండు దాటినా పత్తాలేరు



- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం
- పలుమార్లు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపులు ఎప్పుడు చూసినా మూసే ఉంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఆసుపత్రి వైద్యులు తమ ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా వచ్చి పోవడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని ప్రభుత్వం పదేపదే చెప్పినప్పటికీ.. క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదన్నారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో 35 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి డాక్టర్ సమయపాలన పాటించడం లేదని ఆసుపత్రికి వచ్చిన రోగులు వాపోతున్నారు. అదే విధంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని.. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి మారుమూల గ్రామాల్లో ప్రతిరోజు వైద్యులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని రోగులు కోరుతున్నారు. లేనియెడల అన్ని గ్రామాలు ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అప్పటికి పరిస్థితి మారకపోతే ఛలో సెక్రటేరియట్‌ను చేపడతామన్నారు.

ఇద్దరు డాక్టర్లు అవసరం ఉండగా.. ఒక్కడినే ఉన్నా



నాకు చాలా పీహెచ్‌సీ సెంటర్లు ఉండడంతో.. వాటన్నిటిని చూసేసరికి సమయం పడుతుంది. అంతేకాకుండా పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు అవసరం. కానీ కేవలం ఒక డాక్టర్‌తో అన్ని పనులు చేయించడం ద్వారా పని భారం ఎక్కువ అవుతున్నది. దీంతో రోగులకు సరిపడా సమయం దొరకడం లేదు. ఉమ్మడి పుల్కల్ మండలంలో 35 గ్రామాల పంచాయతీల్లో సుమారు 18 పి.హెచ్.సి సెంటర్లు ఉన్నాయి. వాటన్నిటిని ప్రతిరోజు తనిఖీ చేసి మండల కేంద్రానికి వచ్చేసరికి.. లేట్ అవుతున్నది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఈ ఆసుపత్రిలో ఇంకో వైద్యాధికారిని నియమించాలి.

– దీపాంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్

బీజేపీకి వ్యతిరేకంగా మైనార్టీల రాస్తారోకో

నవతెలంగాణ-జోగిపేట



మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని.. దాన్ని నిరసిస్తూ జోగిపేటలో బీజేపీకి వ్యతిరేకంగా మైనార్టీలు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. స్థానిక ప్రధాన రహదారిపై బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం అల్లర్లను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. మణిపూర్‌లో తక్షణమే సాధారణ పరిస్థితులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎండీ. ఫైజల్, మైనార్టీ నాయకులు అర్షత్, ఆలీషా, మహబూబ్, అత్తర్, చోటు, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

రాయరావు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ రాయరావు చెరువును నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రాయరావు చెరువు నిండి అలుగులు పారడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అలుగులను పరిశీలించి. గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాయరావు చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణ సమీపంలోని 731 సర్వేనెంబర్‌లో గల 35 ఎకరాల ప్రభుత్వ భూమిలో వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చంద్ర గౌడ్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, రమణ గౌడ్ శివంపేట పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాయకులు నాగేష్, ఆంజనేయులు గౌడ్, సాగర్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే

నాట్లు వేసే అమ్మలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ మండలం తిమ్మానగర్ గ్రామం వద్ద కొంటూర్ నుంచి ఖాజాపూర్ వెళ్లే దారిలో భారీగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు, కల్వర్ట్‌ను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేం దర్ రెడ్డి, ఆర్ అండ్ బి. డిఈ. వెంకటేశంతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు మట్టి కొట్టుకపోయి రోడ్డు కల్వర్టు దెబ్బతిన్నదన్నారు. ఈ రోడ్ కల్వర్టు (మైనర్ వంతెన) నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిపించి వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడడంతో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్, ఆర్ అండ్ బి ఏఈ రియాజ్, నాయకులు ఆంజనేయులు, నవీన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ లను రేషన్ డీలర్ల సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్య క్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు నర్సోజి సుధాకర్, నర్సింలు, విజయ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బోర్ మోటార్‌ను ప్రారంభించిన ఎంపీపీ




నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ పాలన రాబోతుందని, పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడియారం గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసిన సింగిల్ ఫేస్ బోర్ మోటర్‌ను శుక్రవారం సర్పంచ్ తిరుమల నర్సింలు, ఎంపీటీసీ బక్కి లక్ష్మి రమేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మండల పరిషత్ నిధుల నుంచి ఇప్పటి వరకు 26 సింగిల్ బోరు మోటర్లను వివిధ గ్రామాలకు అందించామని తెలిపారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరి గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణకు పాల్పడుతున్నారు

అధికారులు స్పందించి న్యాయం చేయాలి
ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తాము కొనుగోలు చేసిన పట్టా భూమిని కొందరు బ్రోకర్ల సహాయంతో తహసిల్దార్ ఇతరుల పేర మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలంటూ బాధితులు కోరుతున్నారు. శుక్రవారం తూప్రాన్ తహసిల్దార్ కార్యాలయం ముందు వారు విలేకరులతో మాట్లాడుతూ తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామ శివారులో 233/అ/1/1 సర్వే నంబర్లలో రెండు ఎకరాల వ్యవసాయ భూమిని జింక చంద్రశేఖర్, జింక శ్రీశైలంలు మల్కాపూర్ గ్రామానికి సంబంధించిన జింక నవీన్ వద్ద నుంచి మూడున్నర సంవత్సరాల క్రితం కొనుగోలు చేసినట్టు తెలిపారు. తమకు విక్రయించిన నవీన్ గతంలో యాదగిరి అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేశాడు అయితే కొంతమంది బ్రోకర్లు అధికారులచే కుమ్మక్కై ఈ సర్వే నంబర్‌ను డేటా కరెక్షన్లో వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని తాము అమ్ముకోకుండా డేటా కరెక్షన్లో చేయడమేమిటని గమనించిన బాధితులు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయగా, మేము చర్యలు చేపడతామని ఆర్ఐను స్థలం వద్దకు పంపుతానని హామీ ఇచ్చారని తెలిపారు. మరునాడు వచ్చి అడిగితే ఆర్ఐ పంచనామా చేసిన పేపర్‌ను ఆమె చించివేస్తూ పై అధికారులకు ఫిర్యాదు చేసుకోమని తెలపడం జరిగిందని బాధితులు ఆరోపించారు. అధికారులు స్పందించి తమ భూమిని డేటా కరెక్షన్లో నుంచి తొలగించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

రైతులు పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి



నవతెలంగాణ-మెదక్

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా రైతులు పంటల సాగు విషయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని మెదక్ జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, కంది, సోయాబీన్, మినుము, పెసర వంటి ఆరుతడి పంటలలో నీరు నిల్వ ఉండటం వల్ల మొక్కల వద్ద వేరు వ్యవస్థకు సరైన పోషకాలు, గాలి అందకుండా ఉంటుందని వివరించారు. దీంతో పంటలు ఎరుపు రంగులోకి మారి ఎదుగుదల లోపిస్తుందన్నారు. రైతులు తమ సొంత నిర్ణయాలు తీసుకోకుండా జిల్లాలోని ఆయా మండలాల్లోని మండల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో నిలిచిన నీటిని బయటకు పంపే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, అనంతరం ఎడ్లు, కూలీలు, దంతెల సహాయంతో భూమి గుల్లబారే విధంగా చేయాలన్నారు. దీని వలన భూమిలోని తేమ తగ్గుతుందని తెలిపారు. అదే సమయంలో కలుపు నివారణ కూడా జరుగుతుందని తెలిపారు. అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపడితే సమర్థవంతంగా పంటలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేశారు.


మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్



నవతెలంగాణ- చేగుంట

ఉచితంగా చేప పిల్లలను అందించి మత్స్యకారుల అభివృద్ధికి, ఎదుగుదలకు సీఎం కేసీఆర్ సహకరిస్తున్నారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణం ఊర చెరువు అలుగు పారుతుండడంతో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్‌లు పాల్గొని, గంగమ్మ తల్లికి హారతినిచ్చి ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందించి వారి అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. అలాగే వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు, కుంటలు నిండడంతో రైతులు సంతోషిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు చిట్టబోయిన రఘుపతి, ఉపాధ్యక్షులు చింతల సిద్ధ రాములు, సభ్యులు సోమ వెంకట్, రవి, సత్యనారాయణ, రాజులు, రాజేష్, గంగులు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు. మరొక పక్క చిన్నగా అలుగు పారుతున్న నీటి వద్ద చిన్న పిల్లలు సంతోషంతో నీటిదారుల వద్ద ఆటలాడుతున్నారు. ఒకరిపై ఒకరు నీటిని చల్లుకుంటూ ఆనందంతో మురిసిపోతున్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత





నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన లస్కర్ బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్నాడు . ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శుక్రవారం బాధితుడిని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా శివంపేట మండల పరిధిలోని తాళ్లపల్లి తండాకు చెందిన గుగులోత్ లక్ష్మికి చెందిన నివాస ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు పోచ గౌడ్, వంజరి కొండల్, తాళ్లపల్లి తండా ఎంపీటీసీ గోవింద నాయక్, కృష్ణ, రాజు, మగ్దూంపూర్ సర్పంచ్ అశోక్, నాయకులు రాజు, శ్రీనివాస్ గౌడ్, త్రినేష్ గౌడ్, సందీప్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో ప్రాతినిధ్యం కరువైన రెండు మండలాలు

- మార్కెట్‌ను నిర్మించారు కానీ కమిటీని వేయని వైనం
- కమిటీ కోసం వేచి చూస్తున్న ఆశావాహ నాయకులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

జిల్లాల పునర్విభజన అనంతరం వంటి మామిడి వ్యవసాయ మార్కెట్ నుంచి విడిపోయిన తరువాత తూప్రాన్, మనోహరాబాద్ మండలాలకు కనీసం వ్యవసాయ మార్కెట్‌లో ప్రాతినిధ్యం కూడా లేకుండా పోయింది. నూతనంగా తూప్రాన్‌లోనే మార్కెట్ ఏర్పాటు కావడంతో ఇక్కడే రెండు మండలాలకు కలిపి కమిటీని ఏర్పాటు చేస్తారనే ఆలోచనతో ఉన్న ఆశావాహ నాయకుల్లో కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంతో నాయకుల్లో నిరాశ నెలకొంటొంది. ఇప్పటి వరకు వంటి మామిడి కమిటీలో ఒక వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ డైరెక్టర్లుగా తూప్రాన్, మనోహరాబాద్‌లకు అవకాశం దక్కింది. అయినప్పటికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వంటి మామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి తూప్రాన్, మనోహరాబాద్ మండలాలను వేరు చేసి తూప్రాన్‌లోనే వ్యవసాయ మార్కెట్‌ను నిర్మించారు. దాంతో రెండు మండలాలతోనే కమిటీని ఏర్పాటు చేయనున్నారు. దాంతో ఇక్కడి నాయకుల్లో కమిటీ ఎప్పుడు ఏర్పడుతుందో అంటూ నాయకుల్లో ఒకింత ఆందోళన నెలకొంటోంది. ఇప్పటి వరకు కనీసం వంటి మామిడి వ్యవసాయ మార్కెట్‌లో ప్రాతినిధ్యం ఉండగా మార్కెట్ విభజనతో మార్కెట్ నిర్మాణం పూర్తయినప్పటికి ఇప్పటి వరకు కమిటీని వేయకపోవడంతో ఎటు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 2017 జూలై 21న మంత్రి హరీష్‌రావ్ భూమి పూజ చేసి రూ.3.53 కోట్లను మంజూరు చేశారు. అనంతరం ఈ సంవత్సరం జనవరి 9న మంత్రి హరీశ్‌రావ్ చేతుల మీదుగా వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభించారు. కాగా నిర్మాణం ఆలస్యమైనా గత ఆరు నెలల క్రితం నిర్మాణం పూర్తయింది. కాగా కమిటీ లేక పోవడంతో మార్కెట్ నిర్వాహణ లేక పాడుపడే పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్ శాఖ అధికారులు తరుచు వచ్చి పరిస్థితిని చూసి వెళ్లే పరిస్థితి నెలకొంది. అదే వ్యవసాయ మార్కెట్‌కు నూతనంగా కమిటీని ఏర్పాటు చేస్తే మార్కెట్ నిర్వహణ కమిటీ బాధ్యతగా ఉండడంతో నిర్వహణ వారే చూసుకుంటారు. ముఖ్యమంత్రి నియోజక వర్గంలోనే వ్యవసాయ మార్కెట్‌కు కమిటీని ఏర్పాటు చేయడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా తూప్రాన్ వ్యవసాయ మార్కెట్‌కు ఎప్పుడు కమిటీని ఏర్పాటు చేస్తారో అంటూ ఆశావాహ నాయకులు ఎదురుచూస్తున్నారు.

సోయం బాబురావును ఎంపీ పదవి నుంచి తొలగించాలి

- గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లకావత్ రమేష్
- సోయం బాబురావు దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నర్సాపూర్

గిరిజనుల పట్ల అనుచిత వ్యాక్యలు చేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావును ఎంపీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీ సోయం బాబూరావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందుగా దిష్టిబొమ్మను పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు, ఎస్టీ జాబితా నుంచి గిరిజనులు తొలగించాలని మాట్లాడడం సరైంది కాదన్నారు. గిరిజనుల పట్ల అనుచిత వ్యాక్యలు చేసి సోయం బాబురావును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాతో పాటు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలు కలుగజేసుకొని ఎంపీ పదవి నుంచి తొలగించి, గిరిజనులకు బేషరతుగా క్షమాపణ చెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే సోయం బాబురావును ఎక్కడ తిరుగనివ్వకుండా అడ్డుకొని తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శివాజీ నాయక్, అంబర్ సింగ్, సామ్య నాయక్, రాము, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టిబేస్ నాయకుల నిరసన

గిరిజనుల పట్ల అదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు చేసిన వ్యాక్యలు సరికావని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ నాయకులు అన్నారు. . శుక్రవారం ఎంపీ సోయం బాబురావు వ్యాక్యలను ఖండిస్తూ నర్సాపూర్ పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిబేస్ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల పట్ల సోయం బాబూరావు చేసిన వ్యాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబేస్ నాయకులు. జిల్లా అధ్యక్షులు రామచందర్, నాయకులు చెన్నా , శ్రీనివాస్, గణేష్, రమేష్, బాల్ సింగ్, రాజు, గోపాల్, బుచ్యా నాయక్, బాలరాజ్, తదితరులు ఉన్నారు.



ఇంటింటికి వెళ్లి అన్నం అడుక్కుని తిన్న జీపీ కార్మికులు

- కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాయితీ కార్మికుల సమస్య సాధన కోసం కార్మికులు చేపట్టిన సమ్మె 23వ రోజుకు చేరుకుంది. 23 రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోయింది. దాంతో కార్మికులు రోజుకో రకంగా నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఆధ్వర్యంలో వినూత్నంగా ఇంటింటికి వెళ్లి అన్నం అడుక్కుని తింటూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు అడుక్కుని తినే పరిస్థితికి చేరుకుందని, దుర్భర జీవితాలను గడుపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జీతాలు సరిపోను లేకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి నెలకొందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు వీరేష్, శ్రీకాంత్, స్వామి, అంజయ్య, రమేస్, రాములు, కిష్టయ్య, చంద్రయ్య, వెంకటేష్, సుశీల, లక్ష్మి, నర్సమ్మ, యాదమ్మ, శాంతమ్మ, శ్యామల, కవిత, శోభ, బాలమణి, మైసమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉండకూడదు
- డ్రైడేలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వర్షాకాలం కావడంతో అధిక వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలగే నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో యాదగిరిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జీడిపల్లి, దండుపల్లి, కూచారం, చెట్లగౌరారం, రంగాయిపల్లి గ్రామాలలో కురుస్తున్న వర్షాలతో నిండుకున్న చెరువుల అలుగులు, కట్టలు, తూములను పరిశీలించారు. అలాగే డ్రైడేలో భాగంగా గ్రామాలలో ఎక్కడైనా నీరు నిలిచి ఉంటే అక్కడ దోమల లార్వ పెరగకుండా ఆయిల్ ప్యాకెట్లను వేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వస్తున్న మిషన్ భగీరథ నీటిని కాచి చల్లార్చిన తరువాతే తాగాలని, పాడుబడిన ఇండ్లలో నివాసం ఉండవద్దని సూచించారు. అలాగే విద్యుత్ స్థంబాలను తాకరాదని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింలు, ఏపీవో ఆదినారాయణతో పాటు గ్రామసర్పంచ్‌లు, నాయకులు కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో తిరుగుతూ ఇండ్ల వద్ద ఎలాంటి నీటి నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, పాత టైర్లు, రోల్లు, తొట్లల్లో వర్షపు నీరు ఉండకుండా తీసేవేయాలని జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గ్రామ ఉపసర్పంచ్ పంచమి రేణుకుమార్ ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని దోమలు, ఈగలు పెరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీరు నిలువ ఉన్న స్థలాలలో ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నందిని, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మెదక్ జిల్లా నిజాంపేట జెడ్పీటీసి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాజకీయ బిక్ష పెట్టిన వారే వెన్నుపోటు పొడిచి, అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకొని అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేస్తూ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ బిక్ష పెట్టిన వారే వెన్నుపోటు పొడిచి నయవంచన చేశారని, బీసీ బిడ్డను అనే ఉద్దేశ్యంతో అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకుంటూ వివక్ష చూపించారని, ఫెయిల్యూర్ లీడర్‌గా ఉండ కూడదనే నిర్ణయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని తెలిపారు. విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి తల్లిదండ్రులకు, సొంత ఊరుకు సేవ చేయాలనే ఆలోచనతో స్వదేశానికి రావడం జరిగిందన్నారు. స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల దత్తత తీసుకొని కార్పొరేట్ హంగులతో తీర్చిదిద్ది సేవా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. 2018 ఎన్నికల సమయంలో పద్మాదేవేందర్ రెడ్డి విజయం కోసం ఎంతో శ్రమించినట్లు తెలిపారు. ఎంపీ ఎన్నికల సమయంలో దేవేందర్ రెడ్డి ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి రాజకీయ బిక్ష పెట్టినట్లు తెలిపారు. నిజాంపేట జెడ్పీటీసీగా మంచి మెజార్టీతో గెలుపొందిన వెంటనే నిజాంపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం ప్రజలకు అందేవిధంగా సహకరించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. కానీ జెడ్పీటీసీగా గెలుపొందిన ఆరేడు నెలల్లోనే ఆశలన్నీ ఆవిరయ్యాయని వాపోయారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటుచేసి డాక్టర్‌ను నియమించాలని, రవాణ సౌకర్యం కోసం రోడ్లు ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేయమంటే కొందరి మాటలను నమ్మిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఆమె భర్త దేవేందర్ రెడ్డి తనపై కక్ష్యసాధింపు చర్యలు చేసినట్లు తెలిపారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదని దుయ్యబట్టారు. మూడు ఎకరాలతో మొదలైన దేవేందర్ రెడ్డికి వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కొన్ని అధికారిక సమావేశాల్లో ఏ హోదాలో కూర్చొని దేవేందర్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అందరి మనోభావాల మేరకు భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకొనున్నట్లు తెలిపారు.

నేడు ఎంపీ పర్యటన



నవతెలంగాణ-చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలో జూలై 29వ తేదీ శనివారం రోజున చేగుంట ను మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించనున్నారని, స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు. పట్టణ కేంద్రంలో అన్ని వీధులు, కమ్యూనిటీ హాల్లు, అసంపూర్తి భవనాలు, పరిశీలించి అన్ని కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలతో సైతం మాట్లాడుతారని, విధిగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని తెలిపారు. కోఆప్షన్ సభ్యులు సంద్రు గు రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బలిదానానికి, మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



నవతెలంగాణ-నార్సింగి



ఇస్లామిక్ కాలమానిని ప్రకారం వచ్చే మొదటి నెల మొహర్రం నెల. ఇస్లాం మతంలో ఈ నెలకు ప్రత్యేకత ఉంది. దాదాపు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం ప్రవక్త ముహమ్మద్ మనవళ్ళు ఇమామ్ హస్సన్, ఇమామ్ హుస్సేన్‌లకు ఇస్లాం మత వ్యతిరేకులు, ఇస్లాం మతం బోధనలు నేర్పాలని పిలిచి వారిని వారి పరివారలను, 72 మంది సహచరులను మోసపూరితంగా షహీద్(వీర మరణం) చేసిన విషాద ఘటన కు గుర్తుగా మొహర్రం మాసంలో ఈ పండగ నిర్వహిస్తారు. మత బోధనకు పిలిచి కర్బలా మైదానంలో చుట్టుముట్టి, చిన్న పెద్ద అనే తేడా లేకుండా తిండికి, నీటికి దూరం చేసి యుద్ధానికి దిగారు. ఎలాంటి యుద్ధ సామగ్రి, తిండి, నీరు లేకుండా శత్రువులతో దాదాపు పది రోజులు పోరాడి, చివరకు షహీద్ అయ్యారు. శత్రువులు షహీద్ అయిన వారి, ముఖ్యంగా ముహమ్మద్ ప్రవక్త మనవల్ల, వారి చిన్న చిన్న పిల్లల తలలను మొండెం నుంచి వేరు చేసి బరిసెలపై కర్బలా వీధులలో ఊరేగించారు. ఆ దుర్ఘటనకు గుర్తుగా ఇప్పటికీ మొహర్రం నెలలో వీర మరణం పొందిన వారి పేర్లపై పీరీలను పెట్టి ఊరేగిస్తారు. వారి ఆకలికి గుర్తు చేసుకుని అన్న దానాలు, దాహాన్ని గుర్తు గా ప్రత్యేకమైన షర్బత్ తయారు చేసి అందరికీ పంచుతారు. మరి కొంత మంది రెండు రోజులు ఉపవాసాలు ఉంటారు. ఇస్లాం కాలమనిని ప్రకారం 10వ తారీఖు (ఆషుర)న, పీర్ల మసీదు ముందు ఒక గొయ్యిలో మంటలతో "అలావ" చేసి, దాని చుట్టూ అలావా ఆడతారు. పీరీలను ఊరేగిస్తు, ఊరి చెరువుల వద్దకు వెళ్లి పీరీలపై నీటిని చల్లి వాటిని చల్లబరుస్తారు. ఈ మొహర్రంకి ఒక ప్రత్యేకత ఉంది, మతాలకతీతంగా హిందువులు ముస్లింలు కలిసి ఈ పండుగను, ఊరేగింపును నిర్వహిస్తారు. పీరీల వద్ద సంతానం లేనివారు, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్నా సమస్యలు, కోరికలు తీరాలని మొక్కులు మొక్కుకుంటారు. మొక్కులు, కోరికలు తీరిన వారు మరుసటి ఏడు మొక్కులు తీర్చుకుంటారు. సంతానం కలిగిన వారు వెండి ఊయలను, ఒడి బియ్యాన్ని, కొబ్బరి దట్టీలను సమర్పించుకుంటారు. హిందువులు ముస్లింలు కలిసి చేసే ఈ పండగ భారత దేశం మత సామరస్యానికి ప్రతీకగా కనబడుతుంది. హిందువులు ముస్లింలు చేతులు కలిపి ఆడే అలావా, మతాలకతీతంగా పీర్లను ఎత్తుకుని ఊరేగించడం ఈ మొత్తం పండగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

20 సంవత్సరాలుగా బీ ఫాతిమా పీరీలు

ఎం.డీ. ముర్తుజా, బీ ఫాతిమా పీరిల నిర్వాహకుడు



గత 20 సంవత్సరాలుగా తాను బీ ఫాతిమా పీరీలను పెడతాను. మతాలకతీతంగా చాలా మంది, దూరం నుంచి భక్తులు ప్రతి ఏడు ఇక్కడికి వస్తారు. పిల్లలు కలగని వారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు బీ ఫాతిమాకి మొక్కులు కోరుకుంటారు. చాలా మందికి సంతాన ప్రాప్తి జరిగింది. ఇబ్బందులు తొలగిపోయాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడు కూడా భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా పండగ


ఎండీ బాఖర్, ఇమామ్‌ల పీరిల నిర్వాహకుడు, దస్త బంద్ గల్లి



మేము మా తాతల కాలం నుంచి ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హస్సన్, 12 ఇమామ్, మొదలగు పీరీలను పెడతాము. మత సామరస్యానికి ప్రతీకగా ఈ పండగను నిర్వహిస్తాం. హిందూ సోదరులు మాతో సమానంగా ఈ పండగలో పాలుపంచుకుంటారు. ఆ దేవుడు హిందూ ముస్లింలకు సామరస్యంగా ఉంచాలని, అందరికీ చల్లగా చూడాలని కోరుకుంటున్నా.

మొక్కులు తొందరగా తీరతాయి

నరసింహా చారి, కేసీఆర్ నగర్, సిద్దిపేట



ఇక్కడ మొక్కులు తొందరగా తీరతాయని తన మిత్రుడు చెప్పగా వచ్చాను. తాను ఆర్థికంగా ఇబ్బందులలో ఉండగా ఇక్కడ బీ ఫాతిమాకి మొక్కు కున్నాను. మిత్రుడు చెప్పినట్టుగానే మొక్కు తీరింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఇక్కడికి వస్తాను. ఇక్కడికి వచ్చాక మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. మతాలకతీతంగా ఇక్కడ ప్రజలను పండుగా నిర్వహించుకోవడం చూసి ఆనందంగా ఉంటుంది.

మొక్కులు చెల్లించుకున్నాను

భవానీ, భక్తురాలు, సిద్దిపేట



తాను గత సంవత్సరం పిల్లలు కలగాలని బీ ఫాతిమాకి మొక్కుకున్నాను. తనకు ఈ ఏడాది పాప పుట్టింది. చాలా సంతోషంగా ఉంది. మొక్కుకున్నట్టుగా ఇక్కడ ఒడి బియ్యం, కుడుకలు, బెల్లం సమర్పించుకోవడం కోసం వచ్చాను. ఇక్కడ మొక్కుకున్నపటి నుంచి అత్తమ్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది.

అషఉర్ ఖానా నిర్మాణం చేపట్టాలి

ఎండీ జమీర్, 5వ వార్డు సభ్యుడు. నార్సింగి



గత 20 సంవత్సరాలుగా ఇక్కడ పీరీల పండుగ సందర్భంగా బీ ఫాతిమాను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పక్కా భవనం లేనందు వల్ల టాపర్లు వేసి నిర్వహిస్తాం. చాలా ఇబ్బంది అవుతుంది. మేము చాలా సార్లు మాకు ఇక్కడ అషఉర్ ఖానా నిర్మాణం చేసి ఇవ్వాలని కోరుతూ వచ్చాం. ఇప్పటి వరకు ఎలాంటి సహాయం అందలేదు. ఈసారి వర్షాలు భారీగా కురుస్తున్నాయి, నిర్వహణకు చాలా కష్టం అవుతుంది. నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి మాకు అషఉర్ ఖానా నిర్మాణం కొరకు తోడ్పాటు అందించాలని కోరుతున్నా.

పత్తి పంటలో జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల శివారు బంజర గ్రామంలోని పత్తి పంటను మద్దూరు ఏవో రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పత్తి పంటలో నీరు అధికంగా చేరడం వల్ల వాటిని కాలువ ద్వారా బయటికి తీసేయాలని ఆయన తెలిపారు. మండలంలో జూలై నెలలో సాధారణ వర్షపాతం184 ఎంఎం ఉండగా ప్రస్తుతం 575 ఎంఎం నమోదు అయిందన్నారు. ఈ అధిక వర్షాల వల్ల పత్తిలో వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి దీని నివారణకు ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బన్డిజం లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లో తడపాలన్నారు. ఈ సస్యరక్షణ చర్యలు చేపట్టినచో మొక్కలు సాధారణ స్థాయికి చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శుక్రవారం పీఏసీఎస్ ఛైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, ఎంపీటీసీ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ , మాజీ ఎంపిటిసి మమతభాను, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారికి ఎఫ్‌డీసీ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలు మాత్రమే నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాయన్నారు. అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. రైతులు, యువకులు, వృద్ధులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్, నాగయ్య, సతీష్, బాబు, యాదగిరి, నాగరాజు, వెంకటేష్, భాను, మహేందర్, సుగుణ, తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, గ్రామ సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుడికందుల గ్రామానికి చెందిన పులి స్రవంతికి రూ.24 వేలు, అల్లిమెల్లి జనార్ధన్ రూ.13 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కె దక్కుతుందన్నారు.పేద ప్రజలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమం గ్రామ కమిటీ అధ్యక్షుడు పులి రాజు, కొప్పుల పరశురాములు, తడేం నరేష్‌లు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

- మండలంలో ఉత్సహంగా పీర్ల ఊరేగింపు



నవతెలంగాణ-బెజ్జంకి

త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే మొహర్రం వేడుకలను మండంలోని అయా గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారు. హిందూ, ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా జరుగుతున్న మొహర్రం వేడుకల్లో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీర్ల ఊరేగింపులో ప్రజలు భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. శనివారంతో మొహర్రం వేడుకలు ముగియనున్నాయి.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బత్తిని సాయిలు అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇంటి పరిసరాలలో వృధాగా ఉన్న వస్తువులలో నిల్వ ఉన్న నీటి లార్వాలను తీసివేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తున్నారని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మంది యువతకు లర్నింగ్ కోసం సిద్దిపేట ఆర్టీవో ఆఫీస్‌కు వెళ్లేందుకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు ఫారాలను ఆయన అందించారు. యూత్ మద్దూరు మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి, గాగిలాపూర్ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు సాయి, యువకులు పాల్గొన్నారు.

సిద్ధన్నపేట గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-నంగునూరు

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుకు ఎంపికైన నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు, రోడ్లు, డ్రైనేజీలను గ్రామపంచాయతీ భవనాన్ని, డంప్ షెడ్, పల్లె ప్రకృతి వనాన్ని, ప్రాథమిక పాఠశాలలోని టాయిలెట్స్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ చంద్రమోహన్ రెడ్డి, డీపీఓ దేవికీదేవి, అడిషనల్ డీఆర్డీఓ కౌసల్య, ఎంపీడీవో వేణు, ఎస్బీఎమ్ సత్యనారయణ, ఎంపీటీసీ బెదురు తిరుపతి, పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, మల్లేశం, తిరుపతి, శ్రీను, సిద్దు, నర్సింలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలోకి వరద నీరు



నవతెలంగాణ-తొగుట

అధికారుల నిర్లక్ష్యంతో జప్తి లింగా రెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోకి వరద నీరు వస్తుందని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామానికి చెందిన చందాపూర్ ఫిడర్ ఛానల్ కాలువ ద్వారా తమ గ్రామానికి చెందిన తుంగ చెరువు నుండి తంబల్ల కుంటలోకి నీరు వెళ్తాయని తెలిపారు. గత కొన్ని ఏండ్ల క్రితం మిషెన్ కాకతీయ పనులలో భాగంగా ఆ కుంట మత్తడి ఎత్తు పెంచారని, అదేవిధంగా ఫిడర్ ఛానెల్ కాలువ ద్వారా అల్ వాల్ చెరువులోకి వెళ్తాయని తెలిపారు. కానీ ఆ కాలువలో పూడిక మట్టి చేరడంతో నీరు వెళ్లే ఆస్కారం లేక పోవడంబతో ఎస్సీ కాలనీలోకి నీళ్లు వస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు తెలపడంతో వారు పరిశీలించినా ఎలాంటి ఫలితం లేదన్నా రు. ఇప్పటి కైనా అధికారులు ఎస్సీ కాలానికి నీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న పీర్ల ఉత్సవాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధమైన గ్రామాల్లో పీర్ల పండుగ వేడుకలు శుక్రవారం కొనసాగుతున్నాయి. హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే పీర్ల పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. మండలంలోని నంగునూరు, సిద్ధన్నపేట,గట్లమల్యాల,మైసంపల్లి, ఖాత, రాంపూర్, మగ్దుంపూర్, పాలమాకుల తదితర గ్రామాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. మైసంపల్లి గ్రామంలో ఎంపీపీ జాప అరుణాదేవి పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. మొహర్రం పండుగ శనివారంతో ముగుస్తుందని ఉదయం నుంచి సాయంత్రం వరకు పీర్లను గ్రామాల్లో ఊరేగింపుగా తీసుక వెళ్ళారు. ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వాహకులు పండుగకు ముస్తాబు చేశారు.

అన్నివర్గాల సమష్టి కృషితో అభివృద్ధి

- గజ్వేల్ గడ ఆఫీసులో పీస్ కమిటీ సమావేశం
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జాతి, మతం, కులం, వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ గడ కార్యాలయంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సంఘటన జరిగినప్పుడు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో తెలపాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదన్నారు. గజ్వేల్ పట్టణంలో పీస్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని మతాలను, కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం ముఖ్యమని పేర్కొన్నారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. యువతతో తల్లిదండ్రులు, పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. గజ్వేల్‌లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు హిందూ, ముస్లింలు శాంతి యుతంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని, చెడును వదిలేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. ఆదర్శవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలో పీస్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రతి మూడు నాలుగు నెలలకు ఒకసారి పీస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వి. యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి రాజమౌళి గుప్తా, వైస్ చైర్మన్ జకియోద్దీన్, జడ్పిటిసి మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, గడ అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ ఏసిపి రమేష్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ మతాల కుల పెద్దలు, ప్రజలు మున్సిపల్ అధికారులు, గజ్వేల్ సిఐ జాన్ రెడ్డి పాల్గొన్నారు

ఒంటి కాలుపై నిలబడి పంచాయతీ కార్మికుల నిరసన









నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం సఫాయి కార్మికుల సమ్మెను పట్టించుకోక పోవడం బాధాకరమని కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 23వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 23 రోజులు కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదన్నారు. జీవో నెంబర్ 51 నిలిపి వేసి మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. మల్లేశం, నారాయణ, నాగరాజు, నర్సింలు, మల్లయ్య, రాములు, కనకవ్వ, శ్యామల పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది . శుక్రవారం కొండపాకలో పంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగల లక్ష్మణ్, మండల జేఏసీ నాయకులు నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్ పలు గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు గంగారపు దుర్గయ్య, ఉపాధ్యక్షులు కాసర్ల సదానందం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి సిరికొండ సంపత్, కోశాదికారి సాదుల వెంకటేషం, ప్రచార కార్యదర్శి వెన్న అనిల్ , కార్యవర్గ సభ్యులు బత్తుల తిరుమల, నర్సవ్వ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నంగునూరు మండలం కారోబార్ల సంఘం అధ్యక్షుడు పిల్లి రవీందర్ డిమాండ్ చేశారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు 23 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ, మండల నాయకులు దేవులపల్లి రాజమౌళి, చిట్యాల కనకయ్య, బెల్లం బాలయ్య, అంకని పరుశరాములు, మన్నె యాదవ్వ, దేవులపల్లి రేణుక, వెంకన్న, లక్ష్మణ్, ముంద్రాతి కనకయ్య, కళావతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల పనితీరుపై అదనపు కలెక్టర్ తనిఖీలు

- గాగీల్లపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో పర్యటన





నవతెలంగాణ-బెజ్జంకి

జేపీఎస్‌ల క్రమబద్ధీకరణను చేపట్టాలని ప్రభుత్వం అదేశాలు జారీ చేయడంతో మండలంలోని అయా గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న జేపీఎస్‌ల పనితీరుపై జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని గాగీల్లపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ పర్యటించి నర్సరీ, హరితహారం, డంపింగ్ యార్డ్‌లను క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. చెత్త సేకరణ, పారిశుద్యం, ఇంటి పన్నుల వసూళ్ల, గ్రామ పంచాయతీ ఆదాయాలు, వ్యయాలు వంటి రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీలు చేశారు. మండలంలోని గాగీల్లపూర్, గుగ్గిల్ల, వీరాపూర్, లక్ష్మీపూర్, వడ్లూర్, పోతారం, నర్సింహుల పల్లి, తిమ్మాయి పల్లి, చీలాపూర్ పల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శుల విధుల క్రమబద్ధీకరణకు ప్రాధాన్యత ఉన్నట్టు ఎంపీఓ విష్ణువర్ధన్ తెలిపారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, సీఈవో రమేశ్, డీపీఓ దేవకి దేవి, డీఎల్పీఓ మల్లికార్జున్, ఏసీపీ సురేందర్ రెడ్డి, పీఆర్ డీఈ సదాశివదాశివ రెడ్డి, ఏఈ సమ్మయ్య, ఆటవి శాఖాధికారులు గోపాల్ రెడ్డి, ఎంపీడీఓ రాము, అయా గ్రామాల సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, ముక్కీస తిరుపతి రెడ్డి, ఎంపీటీసీలు కొమిరే మల్లేశం, ముక్కీస పద్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం రైతులు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్: మండల వ్యాప్తంగా రైతు బీమా కోసం అర్హులైన వారు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. తీగుల్, తిమ్మాపూర్ గ్రామాల్లో రైతు వేదికలను శుకక్రవారం ఆయన సందర్శించి బీమా నమో దు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కు పలు సూచనలు చేసి, కొత్తగా పట్టాదారు పాసుబుక్కు పొంది 15-59 సంవత్సరాలు వయస్సు ఉన్న అర్హులైన రైతులం దరూ దరకాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 5 వ తేదీ లోపు రైతు బీమాకు నమో దు చేసుకోవాలని సూచించారు. అలాగే గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు బీమా కు ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నా సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద జూలై 30 తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో కొత్తగా పట్టాదారు పాసుబుక్కులు గల 1347 అర్హులైన రైతులకుగాను ఇంకా 888 మంది రైతులు రైతు బీమాకు నమోదు చేసుకోలేదని తెలిపారు. వారి పేర్ల జాబితా ను సంబంధిత గ్రామపంచాయతీ వద్ద ఉంచామని తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కిరణ్ కుమార్, శరణ్య, రైతులు పాల్గొన్నారు.

కూలీల ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని వివిధ వార్డులలో మున్సిపల్ కమిషనర్ .విద్యాధర్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్. రాజమౌళి కూలిపోయిన ఇళ్లను, రోడ్లను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిదిలోని 4, 16వ వార్డులలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించి, ఆ ఇళ్లల్లో ఉంటున్న కుటుంబాలను కమ్యూనిటీ భవనాలకు, లేదా వేరే మన చుట్టు పక్కన ఉన్న కుటుంబ సభ్యుల ఇంట్లో ఉండాలని సూచించారు. వార్డు ప్రజలు ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 4వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివ కుమార్‌తో కలిసి మురికి కాలువను అండర్ డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. 16వ వార్డులోని కౌన్సిలర్ తలకొక్కుల భాగ్య లక్ష్మి దుర్గ ప్రసాద్‌తో కలిసి గండి పడ్డ ఊర చెరువును పరిశీలించారు. నాయకులు డైరెక్టర్ వెంకట్, నర్సింలు, క్యాసరం కృష్ణ, వెంకటేష్ , వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలం ముబారాస్ పూర్‌లో పసలాది రాజయ్య (50) ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను ఆమె అనుచరులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త దేవిరెడ్డి, వడ్ల నాగభూషణం, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY
O.S.No. 129 OF 2023

Between:
Smt.Pallapu Mangamma & others ...Petitioners.
AND
The Tahsildar,
Patancheru Mandal and another. ...Respondents

To,
To whom so ever it may concern.

Please take notice that, the above said petitioners have filed a suit for Declaration of Legal Heirs of Late Pallapu Venkataiah S/o. Venkaiah vide O.S.No.129 of 2023 on the file of Hon'ble Senior Civil Judge Court at Sangareddy, and the same is posted to 12-09-2023 at 10.30 a.m., for your appearance before the Hon'ble Senior Civil Judge at Sangareddy, as such if anybody have any objection or right please appear on the above said date and time before the above said court. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
(K.CHANDRA MOULY),
Advocate, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY.
O.S.No. 130 OF 2023

Between:
...Petitioners.
Smt.Paryada Rukkamma & others
AND
...Respondents
The Tahsildar,
Patancheru Mandal and another.

To,
To whom so ever it may concern.

Please take notice that, the above said petitioners have filed a suit for Declaration of Legal Heirs of Late Paryada Venkaiah S/o. Jaggaiah vide O.S.No.130 of 2023 on the file of Hon'ble Senior Civil Judge Court at Sangareddy, and the same is posted to 12-09-2023 at 10.30 a.m., for your appearance before the Hon'ble Senior Civil Judge at Sangareddy, as such if anybody have any objection or right please appear on the above said date and time before the above said court. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
(K.CHANDRA MOULY),
Advocate, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: SANGAREDDY
O.S. No. 1955 OF 2022

Between:
1. Sangam Nagamma, W/o. Sangam Vishwanath
2. Sangam Sangamahesh S/o. Sangam Vishwanath
3. Sangam Veerappa, S/o. Sangam Vishwanath,
4. Smt. Anuradha @ Sangma Rachamma, W/o. Sudheer Ghate, D/o. Sangam Vishwanath.

...Plaintiffs

AND

1.The Tahsildar, Khairtabad Mandal, Hyderabad.
2. All Concerned
3. The Tahsildar, Patancheru Mandal, Sangareddy District.

....Defendants

NOTICE

To,
ALL CONCERNED

This is to inform you that the plaintiffs No's 1 To 4 have filed a suit bearing O.S. No. 1955/2022 on the file of Hon'ble Addl. Judicial First Class Magistrate, Sangareddy, to declare them as legal heirs of Late Sri Sangam Vishwanath S/o. S. Veerappa, R/o. Plot No. 435/A, Road No. 20, Jubilee Hills, Hyderabad - 500033. In respect of Plot No. 118 admeasuring 200 Sq. yards situated at Patancheru Village and Mandal, Dist. Sanga Reddy. If any persons are having any objections for the declaration, above persons i.e., Plaintiffs 1-4 as Legal Heirs of Late Sri Sangam Vishwanath, may appear before the above Hon'ble Court on 09-08-2023 at 10:30 AM and file their objections if any. Otherwise the matter will be decided as per law,

// BY ORDER OF THE COURT //
D. SAMBA SIVA RAO
ADVOCATE
Hyderabad

NOTICE

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT AT:SANGAREDDY
S.O.P NO. 8 OF 2023

BETWEEN:-
Smt. T. Lakshmi Kumari & another ...Plaintiffs
Vs
The Secretary and 3 Others ....Defendants

To
All concerned

Please take notice that the above named plaintiff have filed the above O.S. for Issuing of Sucession Certificate of Late T.Prabhakar Rao @ T.Prabhakar in respect of suit schedule in respect of amount lying at defendants no. 1 to 3. The above said matter stands posted to 11-09-2023 calling for the objections if any from all the concerned.

Therefore, the general public or all concerned who have got any sort of claim or interest, be make it convenient to present before the Hon'ble Prl. Senior Civil Judge, Sangareddy District at Sangareddy on 11-09-2023 with your objections if any at 10-30 A.M. either personally or through your Advocates. Failing which it will be treated as no claims or objections for grant of Sucession Certificate and matter will be decided as per the material available on record. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
M/s. .L.UDAY B.Com, L.L.B
Advocate
Office: #4073,MIG Phase-II,
R.C.Puram Mandal,
Sangareddy district,
Cell: 998598760,



కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి.. వారికి అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తానని బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం అన్నారు. కోహిర్ మండలానికి చెందిన డి.మజర్ (ఎంపీటీసీకి పోటీ చేసిన అభ్యర్థి) తన అనుచరులతో కలిసి వై.నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. యాదవరెడ్డి, జంజీద్ మియా, గౌసోద్దీన్, ఇఫ్తేకార్‌లతోపాటు ఝరాసంగం మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ వాజిద్ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గంగాపూర్ నబిసాబ్, మద్రి రాజేందర్‌లు ఉన్నారు.

ఉరేసుకుని పారిశుధ్య కార్మికుడు మృతి



నవతెలంగాణ-కొండాపూర్

మద్యం మత్తులో ఓ పారిశుధ్య కార్మికుడు ఉరేసుకుని మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బంగారి నరసింహులు పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా మద్యానికి బానిసైన అతడు.. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని మృతి చెందాడు. ఈ మేరకు మృతుని భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కె. వినయ్ కుమార్ తెలిపారు.



ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమిషనర్ శుక్రవారం సందర్శించి ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసు కోవాలని డాక్టర్ రాధికా కు పలు సూచనలు చేశారు. 9వ వార్డులో శానిటేషన్ పనులను తనిఖీ చేశారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.



చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

నవతెలంగాణ- కొండాపూర్

చెరువులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటమునిగి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో జరిగింది. ఎస్సై కె.వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మందుల మల్లేశం (32) తన తమ్ముడైన మందుల శ్రీనివాస్, మరికొందరు గ్రామస్తులతో కలిసి గ్రామ శివారులో ఉన్న చౌదరి చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతుండగా మల్లేశం ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. మృతదేహం కోసం గాలించనప్పటికీ లభ్యం కాలేదు. మరునాడు ఉదయం మల్లేశం మృతదేహం లభ్యమైంది. మృతుడి సోదురుడు మందుల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వర్షాలతో వ్యాధులు ప్రబలకుండా అరికట్టాలి

- పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 7 గంటలలోపు పంచాయతీల్లో రిపోర్టు చేయాలి
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



నవతెలంగాణ-సంగారెడ్డి

వర్షాలతో వ్యాధులు ప్రబలకుండా జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.శుక్రవారం మున్సిపల్ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలతో త్వరితగతిన వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాల్టీల్లో ఆయా అధికారులు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 7 గంటల లోపు గ్రామ పంచాయతీల్లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో డీవాటరింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజూ చెత్త తీయడం, రోడ్లు , మురుగు కాలువలను శుభ్రం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలను సందర్శించి, దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దోమల లార్వా నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని, ఏఎన్ఎంలు, ఆశాలకు ఆరోగ్యంపై డ్రైవ్ నిర్వహించాలని, జ్వర పీడిత ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యంతోపాటు లేఅవుట్ భూములు, ఛానళ్లు, నాలాలు, కాజ్‌వేలపై దృష్టి పెట్టాలని తెలిపారు. పొడి , తడి వ్యర్థాల వేరుచేసి, వంద శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు.కంపోస్ట్ షెడ్ లను వినియోగించాలని, రోజువారీ చెత్త సేకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం చేశారు. దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆదివారం డ్రై డే గా పాటించాలని, ఉదయం 10 గంటలకు 10 నిమిషాల పాటు ప్రతి ఒక్కరు దోమల నివారణకు తమ ఇంటిలో, ఇంటి పరిసరాల్లో నిల్వగల నీటిని, చెత్తను తొలగించాలని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికారులు పాల్గొనాలని సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీపీఓ సురేష్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఎల్‌పిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏఈ ప్రవీణ్ , సీనియర్ నాయకులు గోపాల్‌లతో కలిసి పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. సెల్లార్లలో నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులకు సూచించారు. మున్సిపల్ తరఫున అత్యవసర సహాయక బృందాలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. వర్షపు నీటి కాలువలు చెత్తతో నిండిపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం జరుగుతుందన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విపత్కర పరిస్థితిలో సానిక పోలీసులకు లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు.

రహదారికి ఇరువైపులా వాహనాలు నిలపొద్దు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని బీరంగూడ కమాన్‌రోడ్డు, విద్యుత్ కార్యాలయం రహదారికి ఇరువైపులా వాహనాలు నిలపొద్దని కార్పొరేటర్ పుష్ప నగేష్ కోరారు. రోడ్ల వద్ద ఉన్న చెత్తా చెదారాన్ని జిహెచ్ఎంసీ సిబ్బందితో శుక్రవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీరంగూడ కమాన్, విద్యుత్ కార్యాలయం వద్ద ఉన్న రోడ్లపై వాహనదారులు ఇరువైపులా తమ వాహనాలను నిలిపి తమ ఉద్యోగాలకు, వ్యాపారాలకు వెళ్తున్నారన్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నదన్నారు. కాబట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇలాంటి పనులు మానుకోవాలన్నారు. వాహనాలు అలానే నిలిపితే ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేసి చల్లాన్లు వేయించి వాహనాలను తొలగిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలను తాము ఉపేక్షించబోమన్నారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, మహిపాల్ రెడ్డి, వాసుదేవ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పీర్ల పండుగను ప్రశాంతంగా జరపాలి

నవతెలంగాణ-జోగిపేట

ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పీర్ల పండగను జరపాలని ఆందోల్ మండలం డాకూర్ సర్పంచ్ కళాలి పూజా రమేష్ గౌడ్ సూచించారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామ పెద్దలతో కలిసి పీర్ల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీర్ల పండగకు గ్రామంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సవాల విజయవంతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్సాన్‌పల్లి పీఏసీఎస్ చైర్మెన్



నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అజయ్, గ్రామ పెద్దలు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, పద్మారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన అంజు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకుని బీజేపీ బొల్లారం అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి శుక్రవారం మృతురాలి అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.



సొంత ఖర్చుతో కార్మికులకు రెయిన్ కోట్స్ అందజేత

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఎంపీటీసీ శ్రీనివాస్ చారి తన సొంత డబ్బులతో రెయిన్ కోట్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రతకు అనునిత్యం శ్రమిస్తూ సేవ లందిస్తున్న పంచాయతీ కార్మికులకు తనవంతు సాయంగా రెయిన్ కోట్స్‌ను అందజేసినట్టు చెప్పారు. ఇక ముందు కూడా గ్రామాభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కాగా అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఆందోల్ గడ్డపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా రెపరెపలాడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

త్యాగానికి ప్రతీక మొహరం

నవతెలంగాణ-పుల్కల్

ముస్లింల క్యాలెండర్ ప్రకారం మొహరాన్ని సంవత్సరంలో మొదటి నెలగా మొహరాన్ని పరిగణిస్తారు. షియా తెగకు చెందిన వారు ముఖ్యంగా ఈ పండుగను జరుపుతారు. అస్సేన్, హుస్సేన్ త్యాగానికి ప్రతీకగా ముస్లింలు మొహరాన్ని నిర్వహిస్తారు. ఈ పండుగ రోజున ప్రతీ ముస్లిం సోదరులు నల్లని వస్త్రాలు ధరించి (షర్బత్).. పానకం తయారు చేసి అందరికీ పంచుతారు. ఈ మొహరం నెలలో ఆరో రోజు కాబుల్ వీధుల్లో గొలుసులు, బ్లేడ్లతో వారికి వారే కొట్టుకోవడం, కోసుకోవడం చేస్తారు. అలాగే వారి చేతులతో వారి గుండెల్లో కొట్టుకుంటారు. ఈ పండుగను పది రోజులపాటు జరుపుతారు. పదో రోజున ఆఫ్ఘనిస్తాన్‌లో సెలవు దినంగా ప్రకటిస్తారు. వారు పండుగ రోజున ఉపవాసం ఉంటారు. కాకరకాయ వండుకొని చేదు దినాన్ని వ్యక్తం చేస్తారు.



ఇల్లు కూలిన వృద్ధురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖేడ్ మున్సిపాల్టీలోని మంగల్‌పేట్‌కు చెందిన ఒంటరి వృద్ధురాలు సుందరమ్మ ఇల్లు కూలిపోయింది. కాగా బాధితురాలిని రెండో వార్డు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ శుక్రవారం పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు బయటకెళ్లొద్దు

నవతెలంగాణ దుబ్బాక రూరల్



కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, మత్తడులు, చెక్‌డ్యాంలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షాల కారణంగా ప్రజలెవరూ బయటకు రావొద్దని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపునిచ్చారు. దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామం వద్ద కూడవెళ్లి వాగును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ వర్షాల కారణంగా ఆకారం నుండి బీబీపేట్, కామారెడ్డి పరిసర ప్రాంతాలకు వెళ్ళే ఈదారి ప్రధాన రహదారి కావడంతో బ్రిడ్జిపై నుండి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలెవరూ బయటకు వెళ్ళోద్దని సూచించారు. అంతక ముందు అక్కడున్న పరిస్థితుల గురించి స్థానికులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి బాలేష్ గౌడ్, చింత సంతోష్, దూలం వెంకట్ గౌడ్, బిక్షపతి, పుట్ట వంశీ, మచ్చ శ్రీనివాస్, తోగుట రవీందర్ తదితరులు ఉన్నారు

లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవ తెలంగాణ -గజ్వేల్



రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారలని లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ అధ్యక్షులు పరమేశ్వర్ గుప్త అన్నారు. గజ్వేల్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 20 మంది లయన్స్ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ అధ్యక్షులు పరమేశ్వర్ గుప్త మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానం తో సమానం అని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా రక్తదాన శిబిరం, హరితహార కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి,లయన్ రామ్ ఫనిధర్,లయన్ డాక్టర్ శ్రీనివాస్,లయన్ రాధా కృష్ణ, లయన్ సంజయ్ గుప్త,ఉమేష్, ఐల వేణు, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు కూలిన ఇండ్లు



నవతెలంగాణ-తొగుట

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా 12 ఇండ్లు కూలాయి. శుక్రవారం వరకు తొగుటలో 4, ఎల్లారెడ్డిపేటలో 4, గుడికందులలో 4 ఇండ్లు కూలిపోయాయి. కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వం ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుకుతున్నారు.

మంత్రి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు



నవ తెలంగాణ - సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిచ్చే కార్యక్రమంలో భాగంగా 33వ వార్డుకు సంబంధించి 48 మందికి లర్నింగ్ లైసెన్సులు ఇవ్వడం జరిగిందని కౌన్సిలర్ తస్లీమ్ బేగం-అబ్దుల్ మొయిజ్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు లర్నింగ్ లైసెన్సు తోపాటు, పర్మనెంట్ లైసెన్స్ లో ఇప్పించడానికి తన డబ్బును ఇవ్వడం సంతోషకరమని, యువతకు సహకరిస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ మెంబెర్ ఇర్షాద్ హుస్సేన్, కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రజినీకాంత్ రెడ్డి , సీనియర్ నాయకులు గోరె మియా, ఖయ్యుమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహకారం

నవ తెలంగాణ - సిద్దిపేట



వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జిల్లా సాయిరాం పుట్టినరోజు సందర్భంగా సాయిరాం- సరళల సహకారంతో సిద్దిపేటకు చెందిన పూజారి రమేష్ పంతులు కుమారుడు కృష్ణవర్ధన్ ఇంటర్ ఫస్టియర్ కాలేజీ ఫీజు రూ.10 వేలు, కేసీఆర్ నగర్‌కు చెందిన నిరుపేద మహిళ సంగీత కుమారుడు మణిదీప్ 2వ తరగతి స్కూల్ ఫీజు రూ.11,400 చెక్కులను అందించినట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మాంకాళ నవీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, కార్యదర్శి చకిలం రవి, జిల్లా సాయిరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

వార్డు ప్రజలు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం మున్సిపల్ రెండో వార్డులో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ప్రజలకు సూచించారు. ఇంటింటికి తిరుగుతూ గత నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. వేడి నీరు త్రాగాలని మలేరియా టైఫాయిడ్ జలుబు దగ్గు ఉన్న వెంటనే హాస్పటలకు వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ అన్ ఏం ,ఆశా కార్యకర్త జాల వాణి , పున్న అనిత పాల్గొన్నారు.

చెత్త వేరుచేడం అందరి బాధ్యత

నవ తెలంగాణ - సిద్దిపేట



చెత్త వేరుచేడం ప్రజలందరి బాధ్యత అని, మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజ నర్సు అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరిశ్ రావు సిద్దిపేట పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం నడుస్తూ చెత్త వేరు చేడం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణ 30వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ ఫాతిమా బేగం-వజీర్, పట్టణ కౌన్సిలర్లతో కలిసి వార్డులో ఓపెన్ ప్లాట్, నాలాలలో, రోడ్ల ప్రక్కన చెత్తను వేరు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుండీలలో,తొట్ల నీటిని ప్రతి శుక్రవారం తొలగించాలని తెలిపారు.

మొహర్రం చిత్రం ఆవిష్కరణ

నవ తెలంగాణ - సిద్దిపేట



మొహరం, పీర్లపండుగను పురస్కరించుకొని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో మొహర్రం చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు.

ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను, సమాజాలకు పునరంకితం చేస్తూ జీవన విధానాన్ని కొనసాగిస్థాయని, మొహర్రం త్యాగానికి, సామరస్యతకు ఐక్యతకు ప్రతీక అని అన్నారు. సోదరభావం, ఐకమత్యంగా ఊరంతా సంతోషంగా రాష్ట్రం లో మొహర్రం పీర్ల పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శానికి మారుపేరు ఏసి రెడ్డి నరసింహారెడ్డి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఏసిరెడ్డి చిత్రపటానికి నివాళి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్





తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, జనగామ మాజీ శాసనసభ్యులు, తుది శ్వాస విడిచే వరకు ఎత్తిన ఎర్రజెండా విడవకుండా జీవితమంతా నిరాడరంబరంగా ప్రజా సేవకు అంకితమైన కమ్యూనిస్టు యోధులు అమరజీవి ఏసు రెడ్డి నరసింహారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఎసి రెడ్డి నరసింహారెడ్డి గారి 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శశిధర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా, నైజాం సైన్యాలను ఎదిరించి దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి మట్టుపెట్టాలని, శ్రమకు తగ్గ ఫలితం కావాలని ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొని తుపాకీ తూటాలకు కూడా బలై తీవ్ర గాయాల పాలైనప్పటికీ ఎర్రజెండా ఎత్తుకొని పేద ప్రజలను విముక్తి గావించిన గొప్ప పోరాటయోధుడు ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని కొనియాడారు. జనగామ శాసనసభ్యునిగా పార్లమెంటు రంగంలో కూడా ఉద్యమించి ప్రజల సమస్యలను చట్టసభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమించారన్నారు. జీవితం మొత్తం ప్రజల కోసం త్యాగం చేయాలనే లక్ష్యంతో పీడిత ప్రజల విముక్తి కోసం వివాహం చేసుకోకుండా, పార్టీ కార్యాలయంలోనే నివాసం ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ నడుచుకుంటూ, రిక్షాల పైన ప్రయాణం చేస్తూ గ్రామ గ్రామాన ప్రజా పోరాటాల నిర్వహించారని, జనగామ ప్రాంతంలో ప్రతి గ్రామానికి, కుటుంబానికి ఏసి రెడ్డి నరసింహారెడ్డి అంటే తెలియని వారు ఉండరని, ఆయన సేవలు పొందని వారు లేరని అన్నారు. పాలకవర్గాల అనుసరిస్తున్న బూర్జువా భూస్వామ్య అనుకూల విధానాలకు నిరసనగా కార్మిక వర్గాన్ని, కష్టజీవులను, రైతాంగాన్ని, పేదలను ఐక్యం చేసి అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించేవాడని అన్నారు. నేడు చిన్న పదవి వస్తేనే కార్లు, షికార్లు, విలాసవంతమైన జీవితం గడుపుతున్నటువంటి తరుణంలో త్యాగాలకు విలువ లేకుండా పోయిందని, ధనార్జనేధ్యేయంగా పదవులను ఉపయోగించుకొని సంపన్నులుగా మారుతున్నారని కానీ ఏసి రెడ్డి నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారని ప్రజలే తన ఆస్తిగా తాను చివరి శ్వాస విడిచే త్యాగం చేసిన గొప్ప నాయకుడని ఆ నాయకుని స్ఫూర్తితో నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమించాలని, ఆయన జీవితం నేటి పాలకులకు యువతరానికి ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, నాయకులు జాలిగపు శిరీష, రెడ్డమైన అరవింద్, వంగ రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, కళావతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ఏసిరెడ్డి నరసింహారెడ్డి సేవలు మరువలేని సిపిఎం మండల కార్యదర్శి ఆలెటి యాదగిరి అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ రెడ్డి 32 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆలేటి యాదగిరి మాట్లాడుతూ ఎసిరెడ్డి నరసింహారెడ్డి మద్దూరు మండలంలోని మర్మముల గ్రామంలో జన్మించి తను చిన్ననాటి నుండి ఎర్ర జెండా భూజాన ఎత్తుకొని దున్నేవాడికే భూమి కావాలని వెట్టిచాకి పోవాలని పల్లెల్లో దొరతనం పోవాలని పేద ప్రజలకు పరిపాలన పగ్గాలు రావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలబడి తుపాకి గుండ్లు ఒంటిలో నుండి దూసుకెళ్లిన అదరకుండా బెదరకుండా ఎదిరించి నిలబడి పోరాటం చేసిన యోధుడని ఆయన అన్నారు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి జనగామ ప్రాంతంలో అనేక గ్రామాలలో వేలాది ఎకరాల భూములు గుంజి ప్రజలకు పంచాడని ఆయన తెలిపారు జనగామ కు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రతి గ్రామంలో భూములు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇప్పించి ఎర్రజెండాను రెపరెపలాడించిన యోధుడని అలాంటి వీరుని ఆశయాలను కొనసాగించాలని ఆయన ఆయన కోరారు కార్మికులు ప్రజలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఇరుమల రమేష్ , ఆలేటి నరేష్ఇట్టమైన శంకర్ ,చిలుక కిషన్ ,సింగరపు చందు,చిలుక మురళి,సురేష్ ఇరుమల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు చిత్తడిగా మారిన రోడ్లు

నవతెలంగాణ రాయపోల్





పది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటల్లో వరద నీరు చేరి నిండుకుండలా మారుతుంటే మరోవైపు గ్రామాలలో ఎక్కడికక్కడ వరద నీటితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ఇళ్లలోకి వరద నీరు చేరుతుంది. వాతావరణ శాఖ తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరించడంతో ప్రభుత్వ అధికారులు అప్రమత్తమై చెరువులు, కుంటలు నుండి కొట్టుకపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. వరద నీటి నుండి ప్రజలు ఇబ్బందులు కాకుండా జాగ్రత్త వహిస్తున్నారు.

అయినప్పటికీ విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో శిథిలావస్థకు చేరిన ఇల్లు కూలిపోతున్నాయి.రహదారులు, రోడ్లు గుంతలమయమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వరద నీటితో రోడ్ల పై ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక వాహనాలు గుంతలలో పడి ఇరుక్కపోతున్నాయి.రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాలలో గతంలో నుండే రోడ్లు చాలా వరకు గుంతలుగా మరి అధ్వానంగా మారిపోయాయి.

ప్రయాణికులకు మండల కేంద్రము రావడానికి రాకపోకలకు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇటీవలనే కొన్ని గ్రామాలలో రోడ్ల మరమ్మతులు చేపట్టారు. దానిలో భాగంగానే వడ్డేపల్లి గుర్రాల సోఫా చౌరస్తా నుండి గొల్లపల్లి గ్రామం వరకు డబుల్ మంజూరు కావడంతో పనులు ప్రారంబించారు. కానీ రోడ్డు మరమ్మతు కోసం రోడ్డును తవ్వి అలాగే వదిలేసి ఎక్కడి పనులు అక్కడే నిలిపి వేశారు.దానితో ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా మరీ ప్రయాణికులకు నరకం కనిపిస్తుంది. ఈ రోడ్డు గుండా వాహనాలు వెళ్లాలంటే ఏ భాగం ఆ భాగాలుగా ఉడిపోతున్నాయి. ఇదేం రోడ్డు అని నరకానికి బాటలు వేసినట్లు ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. వెంటనే ఈ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వం

బీఎన్ఆర్ కెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

నవ తెలంగాణ - సిద్దిపేట



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టనట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని బీఎస్ఆర్ కెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ఆరోపించారు. సిద్దిపేటలో కార్మికులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత లేబర్ కార్డులు అందజేయాలని ఎన్నో నెలలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు కింద పడి మరణిస్తే రూ 10 లక్షల బీమా అందజేయాలని, కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ హామీ ఏమైందని ఇల్లు లేని కార్మికులకు డబల్ బెడ్ రూమ్ హామీలు ఏమైనాయని, ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కార్మికులు ఏదైనా జబ్బు చేస్తే ఈఎస్ఐ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని అన్నారు. వచ్చే ఎన్నికల సందర్భంగా బి ఎస్ ఆర్ కే ఎస్ కు చెందిన నాయకులకు మాయమాటలు చెప్పి బీ ఆర్ఎస్ పార్టీలో చేర్పించుకుంటున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి కేవలం ఒక్క జిల్లాలోని మాత్రమే భవనం నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఈ మాటలు కూడా ఒట్టి మాటలుగానే మిగిలిపోతాయని, ఈ మాటలను కార్మికులు పట్టించుకోరని అన్నారు. ఎన్ని హామీలు ఇచ్చిన బి ఎస్ ఆర్ కే ఎస్ నుండి కార్మికులను ఎవరు విడదీయలేరని అన్నారు. కార్మిక సంఘం నుంచి ఎవరో ఒకరు వెళ్లినంత మాత్రాన కార్మికులంతా వారితో ఉన్నారని అనుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మికులు ఎవరి మాయలో పడవద్దని , మన హక్కులను సాధించుకునేంతవరకు పోరాటం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

ఆకలి రాజ్యాన్ని సృష్టిస్తున్న కేంద్ర సర్కార్

టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్

నవ తెలంగాణ - సిద్దిపేట



దేశంలో నిరుద్యోగిత రేటు పెంచి, ఆకలి రాజ్యాన్ని సృష్టిస్తున్న కేంద్ర బిజెపి సర్కార్ అని టిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ అన్నారు. మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ గద్దెనెక్కిన కేంద్రంలోని బిజెపి సర్కార్ మాట తప్పిందని పైగా స్వయంగా ఒప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. పార్లమెంటులో మా పార్టీ ఫ్లోర్ లీడర్ నామ నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సంబంధిత మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇస్తూ గత మార్చి ఒకటి నాటికి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో 9,64354 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఇటీవల నిరుద్యోగిత రేటు పెరిగిందని, సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం ఏప్రిల్ నాటికి నిరుద్యోగిత రేటు 8.11 శాతం నమోదయిందని తెలుపడం సిగ్గనిపిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి సర్కార్ రాక మునుపు 60 ఏళ్లుగా 2-3 శాతం నిరుద్యోగిత ఉంటే బిజెపి సర్కార్ 10 ఏళ్లలో 6 శాతం పెరిగిందని , ఇంతకంటే నీచము ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సన్నాసులను దేశం నుండి పంపిస్తే సంక్షేమ రాజ్యం ఆవిర్భవిస్తుందని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్, పట్టణ సమన్వయ కర్త ఇరుగంటి రమేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, పట్టణ ఉపాధ్యాక్షులు రాగారం రాములు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు గాదగోని సాయి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య

నవ తెలంగాణ- గజ్వేల్



గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్,ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2023 జనాభా లెక్కల ప్రకారం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి సమాన వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఈ నెల 31న కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, గజ్వేల్ మండల కమిటీ సభ్యులు వెంకటాచారి, మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జీవనోపాధి కోల్పోయాం

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు నిండు కుండలా మారి వరదలు పారుతున్నాయి. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ చెరువులో చుట్టుపక్కల కాలువల నుండి జోరుగా నీరు వచ్చి చేరింది. రికార్డ్ స్థాయిలో మత్తడి దూకడంతో చేపలకు అడ్డుగా ఉన్న వలలు తెగిపోయాయి. ఎన్సాన్ పల్లి గ్రామ మత్స్యకారులు శుక్రవారం ఉదయం మాట్లాడుతూ తమ గ్రామంలో మత్స్యకారులు అత్యధిక సంఖ్యలో ఉన్నామన్నారు.విస్తారంగా వర్షాలు కురవడంతో చెరువులో నీరు వచ్చి చేరి తీవ్ర స్థాయిలో మెత్తటి దూకడంతో మత్తడి వద్ద చేపలు వెళ్లకుండా అడ్డుగా పెట్టిన జాలీలు ఒక్కసారిగా పడిపోవడంతో పది లక్షల విలువ చేసే చేపలన్ని మత్తడి నీటి ద్వారా బయటకు వెళ్లిపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మత్యసంపదలపైనే ఆధారపడి ఉన్నామని వర్షాల కారణంగా సుమారు పది లక్షల రూపాయలు విలువచేసే చేపలు బయటకు వెళ్లడంతో జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మత్స్యకారుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లం, స్థానిక ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్, స్థానిక నాయకులు కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో మత్స్యకారులు కట్యూరి నరసయ్య, పంపరి రాజు, మల్లేశం, రవి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అడ్డుగా ఉన్న చెట్ల మొదళ్ల తొలగింపు

నవ తెలంగాణ -దుబ్బాక



పురపాలిక పట్టణ కేంద్రంలోని రామసముద్రం చెరువు మత్తడి పోస్తోంది. వరద ప్రవాహానికి కొట్టుకొచ్చిన విరిగిపోయిన చెట్ల మొదళ్లు దుబ్బాక -హబ్సిపూర్ వెళ్ళే మెయిన్ రోడ్డుకు అడ్డుగా పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్ల మోపును జెసిబి, డోజర్‌లతో తొలగించారు. పట్టణవాసులు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, సిబ్బందిని అభినందించారు.

ధర్మాజీపేటలో ఫ్రైడే ఫ్రైడే

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఖాళీగా ఉన్న పనికిరాకుండా ఉన్న వస్తువులను చెత్త సేకరణ వాహనానికి అందించాలన్నారు.8 వ వార్డులో వర్షాలతో పాక్షికంగా ధ్వంసమైన ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు.ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, పలువురున్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధి వహించాలి

నవతెలంగాణ దుబ్బాక రూరల్



కలుషిత నీరు తాగి దుబ్బాక పట్టణ, మండల ప్రజలు సుమారు 60 మంది అస్వస్థకు గురైన విషయం అందరికీ తెలిసిందే. సమాచారం తెలుసుకుని దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెఱకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం దుబ్బాక ఏరియా వంద పడకల ఆసుపత్రికి చెరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 50 మంది కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన ఘటన అత్యంత బాధాకరమన్నారు. జిల్లాలో ఈ ఘటన జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. జిల్లా యంత్రాంగం గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసిన మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,దుబ్బాక పట్టణ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్,మట్ట కిషన్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కొర్డినేటర్ ఉషయ్య గారి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఆకుల భరత్,బాస మధు,డిపి రాములు ఉన్నారు.

దుబ్బాక ఎస్ఐ గంగరాజు బాధ్యతల స్వీకరణ

నవ తెలంగాణ-దుబ్బాక



భూంపల్లి ఎస్ఐ వి.గంగరాజు ఇటీవలే దుబ్బాకకు బదిలీ అయ్యారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి మెక్క అందజేశారు. దుబ్బాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ మున్నూరు కృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా బాధ్యతల్ని స్వీకరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

నవ తెలంగాణ -గజ్వేల్



శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లో నివసిస్తున్న యువకుడు రాము గురువారం సాయంత్రం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, ములుగు మండలం అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి ములుగు మండల అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ కార్యకర్త కుటుంబానికి 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ ఐటీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద ,సాయి గౌడ్ గజ్వేల్ అసెంబ్లీ ఫుల్ టైమర్ అనూష్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరుతాగి చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవతెలంగాణ దుబ్బాక రూరల్



దుబ్బాక మండలంలోని పద్మశాలిగడ్డ గ్రామానికి చెందిన సునుగురు కుంటయ్య(65)కు వాంతులు విరోచనాలు కావడంతో దుబ్బాక ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకుని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి,దుబ్బాక జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, పీఏసిఎస్ ఛైర్మెన్ షేర్ల కైలాసం, నాయకులు చింతల కృష్ణ, కిషన్ రెడ్డి దుబ్బాక ఏరియా ఆస్పత్రికి చేరుకుని బాధితులను, మృతి చెందిన కుంటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఫోన్లో సమాచారం అందించడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతని కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎంపీ హామీ ఇచ్చారు.

బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని తిప్పన గుల్ల గ్రామమంలో ఇండ్లు కూలిపోయిన కుటుంబాలను శుక్రవారం ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కూలిపోయిన బాధితులు నిరాశ చెందవద్దని ప్రభుత్వం అందించే పథకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు పాత ఇండ్లలో ఉండకూడదని వేరే ఇళ్లలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిప్పనగుల్ల గ్రామ సర్పంచ్ చంద్రవర్ధిని యాదగిరి, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, కే.వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపూర్ దయాకర్, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి శెట్టి రవీందర్, తిప్పనగుల్ల గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు మంగిలిపల్లి యాదగిరి గ్రామస్తులు పాల్గొన్నారు

టేకేదారులకు త్వరలోనే శుభవార్త

కనీస వేతనాల సలహా మండలి సభ్యులు మంచే నర్సింలు

నవ తెలంగాణ - సిద్దిపేట



జిల్లాలోని వివిధ కంపెనీల నుండి బీడీ టేకేదారులు హైదరాబాదులో ఆర్థిక , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుని తన నివాసంలో గురువారం కలవడం జరిగిందని, టేకేదారులకు బీడీ పెన్షన్ త్వరలోనే శుభవార్త చెప్తామని భరోసాను మంత్రి ఇచ్చారని బీడీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు మంచే నర్సింలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు వచ్చినా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అందుబాటులో ఉంటారని, సహాయ సహకారాలు అందిస్తారని, బీడీ టేకియదారులు ప్రతిరోజు గంపలు తీసుకొచ్చే సమయంలో అనుకోకుండా యాక్సిడెంట్ అయి ఎంతో మంది టేకేదారులు మరణించడం జరిగిందని, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న ప్రతి టేకేదారుకు ఐదు లక్షలకు తగ్గకుండా ప్రమాద బీమా చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. పెద్ద మనసుతో మంత్రి తమకు సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. టేకేదారుల ప్రతినిధి లు ఐలా రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లేశం, భాస్కర్, శేఖర్, అమర్నాథ్, సత్యనారాయణ , అశోక్, నాందేవ్, రాములు, శ్రీనివాస్, మహేందర్, వెంకటేశం, రాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి దుబ్బాక ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పద్మశాలిగడ్డ గ్రామంలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై సుంగూరి కుంటయ్య, కూటిగంటి రాజవ్వ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకుని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి బాలేష్ గౌడ్, చింత సంతోష్, దూలం వెంకట్ గౌడ్, బిక్షపతి, పుట్ట వంశీ, మచ్చ శ్రీనివాస్, తోగుట రవీందర్, సుంకు ప్రవీణ్ ఉన్నారు. దుబ్బాక మండలంలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన గ్రామాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు.ఈ విషయం తెలుసుకుని దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి , మండల పరిధిలోని బల్వంతాపూర్, నరెండ్ల గడ్డ, పద్మశాలి గడ్డ, పెద్ద గుండవెళ్ళి గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే రఘునందన్ రావు సందర్శించారు. వైద్యులు అధికారులతో మాట్లాడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ వైద్యాధికారి భార్గవి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్య సిబ్బంది, అయా గ్రామ సర్పంచులు , కౌన్సిలర్ల ఉన్నారు.

దుబ్బాక ఆస్పత్రి గొప్పలు చెప్పుకోడానికే.. వైద్య సేవలో నిల్

బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు
సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక వంద పడకల ఆసుపత్రి కేవలం గొప్పలు చెప్పుకోడానికి మాత్రమే పరిమితి అయ్యిందని, కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన బాధితులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్ని సంజీవ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల పరిధిలోని బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ,నారెండ్ల గడ్డ, పెద్ద గుండవెల్లి గ్రామాలతో పాటు మున్సిపల్ పరిధిలోని దుంపల పల్లి వార్డ్ కు చెందిన 50 మందికి అస్వస్థత



గురైన విషయం తెలుసుకుని దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి సీనియర్ నాయకులు చిన్ని సంజీవ్ రెడ్డి, రాజి రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక ఆరోగ్య మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాల్లో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అటు రాష్ట్ర ప్రభుత్వం , ఇటు జిల్లా యత్రాంగం ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవగాహనలు చేయకపోవడం మూలంగా ఇలాంటి సంఘటనలు దాపరించాయని మండిపడ్డారు.ఆస్పత్రిలో చేరిన రోగుల పరిస్థితి, వ్యాధి నిర్ధారణ రిపోట్లు గురించి అధికారులకే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు మేల్కొని ప్రజా ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బాల్ రెడ్డి, బెల్లే బాల్ నర్సు, జింకా కనకయ్య, దుబ్బారెడ్డి, చెక్క నర్సింలు, చింతల ఎల్లం కోమ్మాట నరేష్ తదితరులు ఉన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

గజ్వేల్ ఏడీఏ బాబునాయక్

నవతెలంగాణ -గజ్వేల్

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రైతు బీమా దరఖాస్తులు స్వీకరించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయని ఇందులో గజ్వేల్ 853, కొండపాక 966, రాయపోల్ 1142 రైతులు ఇంకా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ మూడు మండలాల్లో 2961 మంది రైతులు రైతు బీమా చేసుకోవాలని కోరారు. ఆగస్టు 5వ తేదీ వరకు అవకాశం ఉందని వారు తెలిపారు. 18 /6/2023 వరకు పాసుబుక్కులు వచ్చి ఇప్పటివరకు రైతు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. 18 నుండి 59 సంవత్సరాలు 14/08/1964 ,14/08/2005 వయసు వారికి ఈ అవకాశం ఉందన్నారు. రైతులకు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఉంటే క్లస్టర్ ఏఈఓ లను



సంప్రదించాలన్నారు. రైతు బీమాకు కావలసిన పాసుబుక్ జిరాక్స్, పట్టాదారు ఆధార్ జిరాక్స్, నామిని ఆధార్ జిరాక్స్, రైతు బీమా ఫారం జత చేసి స్థానిక ఏ ఈ ఓ గారికి అందించాలని వారు తెలిపారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరుతున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవ్పూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరగా వారికి పార్టీ కండవ వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వరంగా మారినట్లు చెప్పారు. మునిగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కిరణ్, యాదగిరి, నాగరాజు, సతీష్, మధు, సురేష్, భాను, వెంకటేష్ లు పార్టీలో చేరినట్లు ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదేవ్పూర్ మండలంబీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ కిరణ్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,వి పి ఆర్ మీడియా ఇన్చార్జి హైమద్ తదితరులు ఉన్నారు.

వర్షానికి ఇండ్లు కూలిన కుటుంబాలను ఆదుకోవాలి

నవ తెలంగాణ కొండపాక

ఇటీవల కురిసిన బారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయి కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికీ తక్షణ సహాయంగా 10000 రూపాయలు అందించాలని కాంగ్రెస్ పార్టీ సెల్ జిల్లాధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మండలంలోని పలుగ్రామాలు తిరిగి బాధితులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి పల్లి



ఉపసర్పంచ్ నర్సింగారవు, మండల అధ్యక్షులు కుంచెం రవి, వడ్లకొండ రవీందర్, దేవేందర్ చౌదరి, బొకే రామచంద్రం, పాల్గొన్నారు.

అకాల వర్షాలకు.. కూలిన నివాస ఇండ్లు



నవతెలంగాణ- కొల్చారం : అకాల వర్షాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో నివాస ఇండ్లు కూలిపోయాయి. శుక్రవారం మండల కేంద్రం కొల్చారంతోపాటు వివిధ గ్రామాల్లో కూలిన ఇండ్లను ఆర్ఐ ప్రభాకర్ పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటి వరకు14 నివాస గృహాలు కూలడం జరిగిందన్నారు. వీటన్నింటినీ ఎప్పటికప్పుడు రిపోర్టు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామని తెలిపారు. ఇంకా కొన్ని చోట్ల కూలిన ఇండ్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్థితిలో ఉన్న నివాస గృహాల్లో ప్రజలు ఉండకూడదని అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటాం

హుస్నాబాద్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

భారీ వర్షాల కారణంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలలో నష్టపోయిన ప్రతి ఒకరికి అండగా ఉంటామని ఎవరు అధైర్యపడవద్దని శుక్రవారం హుస్నాబాద్ లో పర్యటించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ భరోసా కల్పించారు. భారీ వర్షాలకు నీట మునిగిన హుస్నాబాద్ పట్టణం, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు,హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడి , పందిళ్ళ బ్రిడ్జ్ ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణానికి వరప్రదాయని కాకతీయుల కాలంలో నిర్మించిన ఎల్లమ్మ చెరువు గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారి జలకళను సంతరించుకుందన్నారు. ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ కోసం కట్టపై మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం మూడు కోట్లు కేటాయించామని తెలిపారు .హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా బతుకమ్మ ఘాట్ ఇతర అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేస్తామని అన్నారు. హుస్నాబాద్



పట్టణంలో భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు సమన్వయంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించారని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం హుస్నాబాద్ లో నమోదు అయిందని తెలిపారు.హుస్నాబాద్ లో భారీ వర్షాలకు కూలిన ఇండ్లను పరిశీలించి ఆ కుటుంబంను అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజనీ తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, అక్కన్నపేట ఎంపీపీ మాలోతి లక్ష్మి బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ , హుస్నాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఏసి రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కష్టజీవులకు అండగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ మహా నాయకుడు ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని కొనియాడారు. శుక్రవారం కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. (ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సనాది భాస్కర్, నాయకులు బక్కేల్లి బాలకృష్ణ, సార్ల యాదయ్య, ఆరుట్ల రవీందర్, గాంధారి శ్రావణాచారి, కృష్ణ, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు..